ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 05, జూన్ 2026 16 పేజీలు



## ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా జాబితా ఉండాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

16వ పేజీలో...



# కొత్త పెన్షన్ల మంజూరుకు.. మోక్షం ఎప్పుడో..?

### ఆవిర్భావం రోజున అందజేయని పెన్షన్లు

### ఎంతో ఆశతో ఎదురుచూసిన దరఖాస్తుదారులు

### పెన్షన్ల మంజూరు ప్రస్తావించని ప్రభుత్వం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు తదితరులు నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ల మంజూరుకు నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం చేసింది. దరఖాస్తుదారులు ఎంతో ఆశతో ఎదురు చూశారు. పెన్షన్లు వస్తాయని ఆశపడ్డారు. చివరికి నిరాశ చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రభుత్వము పెన్షన్ల మంజూరు ప్రస్తావన లేకపోవడంతో దరఖాస్తుదారులు నిరాశతో ఇంటి ముఖం పట్టారు. ఎందుకు ప్రభుత్వం మంజూరు చేయలేదు, అర్హులకు అందజేయలేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క మండలంలో పరిశీలిస్తే వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఒక్కొక్క జిల్లాలో 20 నుంచి 30 వేల వరకు దరఖాస్తులు వివిధ రకాల పెన్షన్ల నిమిత్తం రావడంతో ప్రభుత్వము అందజేసే రెండు లక్షల పెన్షన్లు ఏ మూలకు సరిపోవు. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఒక్కొక్క గ్రామంలో పది మందికి మించి పెన్షన్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

2వ పేజీలో...

# ఘోర ప్రమాదం

**దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు వద్ద ట్రాక్టర్ బైక్ ఢీ అన్నదమ్ములు మృతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త

**దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు అన్నదమ్ములు అక్కడికక్కడే మృతి చెందారు**



2వ పేజీలో...

రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి చర్ల మండలం గుంపెల్లి గ్రామానికి చెందిన చుంచు సంతోష్ (21) చుంచు చరన్ సాయి (17) ఇద్దరు అన్నదమ్ములు ఇంటి వద్ద నుండి భద్రాచలం పల్సర్ ద్విచక్ర వాహనంపై వెళ్లారు తిరిగి భద్రాచలం నుండి చర్ల వెళ్లే గ్రామంలో దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామం వద్ద సీతానగరం గ్రామం నుండి

## గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్



2వ పేజీలో...

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తా

### అభినందన సభలో సుబ్బారెడ్డి



**సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపులకు అతీతంగా అందర్నీ సమన్వయపరిచి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల పగ్గాలు చేపట్టిన భీమిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. సత్తుపల్లి మండలం స్వగ్రామమైన రేజర్లలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ నాయ కులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన అభినందన సభలో భీమిరెడ్డి సుబ్బారెడ్డిపై విధంగా అన్నారు. పిన్న వయసులో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు తనకు మండల స్థాయిలో ఈ బాధ్యతలు అప్పజెప్పి నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాపై పెట్టుకున్న

2వ పేజీలో...




## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### మొదటి పేజీ తరువాయి..

నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని ఈ సందర్భంగా భీమిరెడ్డి సుబ్బారెడ్డి కార్యకర్తలకు నాయకులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపథకాలు పార్టీల కతీతంగా గ్రామ గ్రామాన ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని, అందుకు మీరందరూ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి కోరారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దేసిరెడ్డి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ లు జక్కుల ప్రభాకర్, దేశి రెడ్డి దామోదర్ రెడ్డి తదితరులు సుబ్బారెడ్డి సేవలు గుర్తించి మండల పార్టీ పగ్గాల అప్పగించినందుకు ఎమ్మెల్యే



దంపతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం భీమిరెడ్డి సుబ్బారెడ్డిని ఈ సందర్భంగా గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్, ఉప సర్పంచ్ ఏ శ్రీనివాసరావు, జి రామ్మోహన్‌రెడ్డి, శ్రీశ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు కనుమతిరెడ్డి సత్యనారా యణరెడ్డి, సర్పంచి, ఉప సర్పంచ్, భీమిరెడ్డి అరుణ, గద్దల లక్ష్మి, తదితరులతో పాటు రేజర్ల, కొత్తూరు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## కొత్త పెన్షన్ల మంజూరుకు మోక్షం ఎప్పుడో

### మొదటి పేజీ తరువాయి..

దరఖాస్తులు చూస్తే మండలాల స్థాయిలో వందల సంఖ్యలో ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం రెండు లక్షల పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. పరిస్థితులను అవగాహన చేసుకున్న ప్రభుత్వం సమస్యలు ఉత్పన్నమవు తాయని ఉద్దేశంతో వాయిదా వేసుకున్నట్లు తెలుస్తుంది. గ్రామాల్లో ఎంతోమంది అర్హులు ఉండగా కొందరికి వచ్చి మరి కొందరికి రాకపోతే స్థానికంగా అధికార పార్టీ నాయకులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీనికి తోడు బడ్జెట్ కొరత కూడా ఉంది. పలు కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం పెన్షన్ల మంజూరు వాయిదా వేసుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా మహాలక్ష్మి పథకం కింద మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే నిమిత్తం స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని అనుకున్నప్పటికీ అది కూడా జరగలేదు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాకపోవడంతో స్మార్ట్ కార్డుల పంపిణీ వాయిదా వేసినట్లు అధికారులు అంటున్నారు. గత ప్రభుత్వం 2022 ఆగస్టు మాసంలో చివరిసారిగా కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. నాటినుండి నేటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు కాలేదు. పెన్షన్ల కోసం ఆరాటపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగించే వారు కూడా లేకపోలేదు. పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు తదితరులకు అత్యంత అవసరం. ప్రభుత్వానికి కూడా వారి అవసరము తెలిసినప్పటికీ ఎందుకు నిలుపుదల చేసిందో దరఖాస్తుదారులకు అర్థం కాక అయోమయం లో పడ్డారు. వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా , డయాలసిస్ బాధితులకు పెన్షన్లు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు కావలసి ఉంది. ప్రజా పాలనలో కూడా దరఖాస్తులను స్వీకరించి వివరాలను ఆన్లైన్ చేశారు. ప్రజా పాలనలో కూడా అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. కొత్తగా దరఖాస్తులు చేసుకునే పరిస్థితి లేదు. కొత్త దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకునేందుకు ఆప్షన్ కూడా ఇవ్వలేదు. గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికి మాత్రమే పెన్షన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంది. ఎప్పుడు పెన్షన్లు ఇస్తాము అనే విషయమై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పెన్షన్లు ఇస్తామని విస్తృత ప్రచారం చేసిన ప్రభుత్వము ఒక్కసారిగా మోనం దాల్చడం వెనుక ఆంతర్యం ఏమిటని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్నారు. అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తున్నారు. సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నారు. ఎకరం, రెండు ఎకరాలకు రైతు భరోసా అందజేస్తున్నారు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుకున్న వారికి బిల్లులు చెల్లించకుండా జీరో బిల్లు అవకాశం కల్పించారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. అర్హులందరికీ కొత్తగా రేషన్ కార్డులు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని, బ్రేక్ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టారు. మరెన్నో పథకాలను ప్రవేశ పెడుతూ అమ్మాయి చేస్తున్న ప్రభుత్వము కొత్త పెన్షన్లకు మాత్రం మోక్షం కలిగేలా చూడడం లేదని దరఖాస్తుదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది అర్హులైన పెన్షన్ దారులకు జీవనోపాధి కల్పించే పెన్షన్ల మంజూరు చేయడంలో ప్రభుత్వ నిరక్ష్యాన్ని దరఖాసు ్తదారులతో పాటు పలు పార్టీల నాయకులు కూడా తప్పుపడుతున్నారు. వృద్ధాప్యంలో ఏ పనులకు వెళ్లలేని వృద్ధులకు పెన్షన్లు అందజేస్తే ఎంతో ఆసరాగా ఉంటుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా దివ్యాంగులు కూడా ఇతర పనులకు వెళ్లలేని పరిస్థితి. దివ్యాంగులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్న ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడంపై దివ్యాంగులు పెదవి విరుస్తున్నారు.కొత్త పెన్షన్ల మంజూరు విషయమై అంతట చర్చనీయాంశమైంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఘోర ప్రమాదం





### మొదటి పేజీ తరువాయి..

చిన్న బండి రేవు గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న క్రమంలో పల్సర్ వాహనం ట్రాక్టర్ ఢీకొన్నాయి దీంతో పల్సర్ పై వెళ్తున్న అన్నదమ్ములు సంతోష్ చరణ్ సాయి ఇద్దరికీ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు జరిగిన ప్రమాద సమాచారాన్ని స్థానికులు దుమ్ముగూడెం పోలీసులకు అందించారు దీంతో సీఐ వెంకటప్పయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు మృతదేహాలకుశవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారుతమ్ముడిని జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు వెళ్లి కానరాని లోకానికి...పదవ తరగతి పాసైన తమ్ముడు చరణ్ సాయిని జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేర్పించేందుకుఅన్న సంతోష్ ద్విచక్ర వాహనంపై భద్రాచలం తీసుకొని వెళ్ళాడు తిరుగు ప్రయాణంలో మరొక అర్ధగంటలో ఇంటికి చేరుకునే క్రమంలో ఊహించని రోడ్డు ప్రమాదం సంభవించి మృత్యువాత పడ్డారు గొంపెల్లిలో విషాద ఛాయలు చర్ల మండలం గొంపెల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి కూలి పనులు చేసుకుంటూ తన కుమారులను పోషించుకుంటూ చదివిస్తున్న తల్లి కుమారి ఈ ప్రమాద విషయం తెలియగానే స్పృహ కోల్పోయింది ఆమె రోదన ఆపడం ఎవరి తరం కాలేదు జరిగిన రోడ్డు ప్రమాదంపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ద్యేయం

**-అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : కౌన్సిలర్ మహేష్**

**-ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వార్డు సభ**

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ద్యేయమని ఏదులాపురం మున్సిపాలిటి 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సభలలో వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్ సంచయ్ – జల్ భాగీదారి కార్యక్రమం, సార్ మ్యాపింగ్, తాగునీటి సరఫరా, డ్రైనేజీల శుభ్రత, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య చర్యలు, హరితహారం కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా సమర్థవంతమైన చర్యలు చేపడుతోందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధం, డ్రైనేజీల నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే సార్ ప్రక్రియలో భాగంగా బి ఎల్ ఓ ల ద్వారా వెరిఫికేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నందున ప్రజలందరూ తమ వివరాలను సక్రమంగా మ్యాపింగ్ చేసుకోవాలని కోరారు. ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని వాటికి ప్రభుత్వము నిధులు కూడా మంజూరు చేసినందనుజ్ పట్టణ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, మున్సిపల్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య చర్యలు, నీటి నిల్వల నివారణ వంటి అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్య రాకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చుని, ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పగిడిపల్లి ఉషారాణి, జిపివో వీరబాబు, ఏఈఓ ఆదర్శ్, మాజీ ఉప సర్పంచ్ నాగండ్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బొల్లం వెంకన్న, కొర్ని సీతరాములు, ఉండేటి కృష్ణ, అంగన్‌వాడీ టీచర్ ఉండేటి జ్యోతి, గ్రామ దీపిక బుర్రా ఉమారాణి, గ్రామస్థులు దాసరి బొర్రయ్య, దొడ్డా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### వార్డు ఇంచార్జ్‌పై గరం గరం...

గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు సంబంధించి గ్రామస్థులకు సరైన సమాచారం అందించటంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభ మొదలైనప్పుడు ఎవరు లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. దీంతో కౌన్సిలర్ జోక్యం చేసుకొని చరవాణిలో గ్రామస్థులకు అప్పటికప్పుడు సమాచారం అందించి గ్రామ సభకు రావాలని కోరారు. దీంతో వారు గ్రామ సభకు హాజరై అధికారులు చెప్పిన పలు విషయాలను తెలుసుకున్నారు.



# వరుస దొంగతనాలతో బిక్కుబిక్కుమంటున్న మండల ప్రజలు

## లంకపల్లి ఘటన మరువక ముందే లంకాసాగర్ లో మరో ఘటన

## పోలీసు యంత్రాంగానికి సవాలు విసురుతున్న వరుస దొంగతనాలు

## ప్రొఫెషనల్ దొంగలుగా చర్చించుకుంటున్న మండల ప్రజలు

పెనుబల్లి,జూన్ 4 ప్రభాతవార్త:

పెనుబల్లి మండలంలో దొంగలు హడలెత్తిస్తున్నారు. పెనుబల్లి మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. లంకపల్లి గ్రామంలో జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే లంకాసాగర్ లోని ప్రక్క ప్రక్కన ఇళ్లలో చోరీలకు పాల్పడడంతో ప్రజలు హడలెత్తుతున్నారు. వేసవి కాలంలో ఆరుబయట నిద్రిస్తున్న వారి ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. పోలీసులకు ఆధారాలు దొరక్కుండా పక్కా పథకంతో సినీ పక్కీల్లో దొంగలు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పెనుబల్లి మండలంలోని లంకసాగర్ గ్రామంలో వరుస ఇళ్లల్లో చొరబడి దొంగలు బంగారం నగదుని అపహరించారు.



గ్రామానికి చెందిన మెరుగు వెంకటేశ్వరరావు, ఆముదాల నరసింహారావు అనే రైతుల పక్కపక్క ఇళ్లల్లో బుధవారం అర్ధరాత్రి వరుస దొంగతనానికి దుండగులు పాల్పడ్డారు. మెరుగు వెంకటేశ్వర్లు, ఆముదాల నరసింహారావు అనే రైతులు కుటుంబ సభ్యులతో తమ ఇళ్ల ముందు వరండాలో నిద్రించారు.తెల్లవారుజామున నిద్రలేసి ఇంటిలోకి వెళ్లేసరికి గదులలో వస్తువులు చిందరవందరగా పడి ఉండడం, బీరువాలు తెరుచుకొని ఉండటంతో చూసి ఇండ్లలో దొంగలు పడ్డారని గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. ఇంటి వెనుక పొలాలలో నుండి ప్రవేశించి ఇళ్లలో ఉన్న గడ్డపారలు ఉపయోగించి వెనుక భాగంలోని తలుపుల గడులను తొలగించి లోపలికి ప్రవేశించి బీరువాలను తెరిచి బీరువాలలో ఉన్న నగదుని, బంగారు ఆభరణాలను అపహరించారు. మెరుగు. వెంకటేశ్వర్లు ఇంటిలో రూ.3.50 లక్షలు నగదు, 40 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆముదాల నరసింహారావు అనే వ్యక్తికి చెందిన మరో ఇంటిలో ఇదే తరహాలో ఇంటి వెనుక భాగంలో తలుపుల గడులను పగలగొట్టి ఇంటిలోకి చొరబడి 16 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ. 20 వేలు నగదు చోరీకి పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు వివరించారు.మెరుగు.వెంకటేశ్వర్లు ఇంటిలో చోరీకి పాల్పడిన అనంతరం సినీ తరహాలో వంట ఇంటిలోని కారాన్ని గదులలో చల్లి క్లూస్ టీం కి ఆధారాలు దొరక్కుండా వ్యవహరించారు. అలాగే తలుపులను తెరిచేందుకు ఉపయోగించిన 3 గడ్డపారలను, ఇంటి వెనుక భాగంలోని పొలాలలో ఉన్న బురద మడుగులో వేసి అక్కడినుండి పరారు అయినట్లుగా పోలీసులు పరిశీలనలో గుర్తించారు. చోరీకి గురైన ఇళ్లను పరిశీలించిన ఏసిపి కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తి లింగం తో కలిసి చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లంకపల్లి గ్రామంలో జరిగిన చోరీకి రెండు రోజుల వ్యవధిలోని అదే తరహాలో లంకాసాగర్ గ్రామంలో దుండగులు చోరీకి పాల్పడడం పట్ల పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రతి గ్రామంలో రాత్రుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో అనుమానాస్పదంగా అపరిచిత వ్యక్తులను సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పరిధిలోని పోలీసులకు ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాలు ఇచ్చారు.

## పాల్వంచలో 4.480 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

### - నలుగురు అరెస్ట్

పాల్వంచ,జూన్ 4,ప్రభాత వార్త :



ఖమ్మం అబ్కారీ శాఖ ఎన్ఫోర్స్ మెంట్ బృందం గురువారం పాల్వంచ పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 4.480 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుంది.ఈ కేసులో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన అధికారులు,వారి వద్ద ఉన్న రెండు మోటార్‌సైకిళ్లు,మూడు సెల్‌ఫోన్లను కూడా సీజ్ చేశారు.ఖమ్మం అబ్కారీ శాఖ ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరి రావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడిలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు.పట్టుబడిన వారిలో కర్నూలు జిల్లాకు చెందిన ఎస్కే మహమ్మద్ ఆవేజ్ భాష,పశుపాల జగన్నాథ్‌తో పాటు ఒడిశా రాష్ట్రం మల్కానగిరి జిల్లా నాలగుంట గ్రామానికి చెందిన ప్రసన్నజీత్ మండల్,ప్రీతం రాయ్ ఉన్నారు.ప్రాథమిక విచారణలో ఒడిశా రాష్ట్రంలోని మల్కానగిరి ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుళ్లు ఎం.డి. ఖలీల్ అహ్మద్,జమాల్ పరీఫ్, కానిస్టేబుళ్లు ప్రసన్న,ఉపేందర్, నాగరాజ్,వి.శివశంకర్ పాల్గొన్నారు.

## హమాలీ అడ్డ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

పాల్వంచ టౌన్,జూన్ 4,ప్రభాత వార్త:



పాల్వంచ పట్టణంలోని హమాలీ అడ్డ వద్ద స్పైసీ హోటల్ ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.రోడ్డు పక్కన ఒ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు,మృతుడు సుమారు 55 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించారు.స్థానిక ట్రాలీ అడ్డ డ్రైవర్లు తెలిపిన వివరాల ప్రకారం,ఉదయం 9 నుంచి 10 గంటల సమయంలో సదరు వ్యక్తి అక్కడే రోడ్డు పక్కన కూర్చొని ఉన్నాడని,అనంతరం కొంతసేపటి తర్వాత స్పందించకపోవడంతో పరిశీలించగా మృతిచెంది ఉన్నట్లు తెలిసిందన్నారు.మృతుడు నీలిరంగు చొక్కా, కాఫీ రంగు ప్యాంటు,బెల్ట్ ధరించి ఉండగా, అతని పక్కనే ఒక టవల్ కూడా ఉన్నట్లు గుర్తించారు.అయితే మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు సమాచారం.మృతుడి గుర్తింపు, మరణానికి గల కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ లోనున్న ముసలమడుగు గ్రామంలో సోయం సీతమ్మ కు చెందిన పూరిల్లు గురువారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది ఇంట్లో ఎవరు లేని సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించారు స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేదు సమాచారాన్ని భద్రాచలం అగ్నిమాపక కేంద్రానికి అందించారు దీంతో అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న దుస్తులు వంటసామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 3 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిసింది సమాచారం తెలుసుకున్న గిరిదావర్ గజ్జల నరసింహారావు పంచనామా నిర్వహించారు

## చోరీ కేసు ఛేదించిన ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులను అభినందించిన వరంగల్, ఖమ్మం పోలీసు కమిషనర్లు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రేగిడి పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెం. 669/2025, 670/2025 మరియు 14/2026 (సెక్షన్ 331(3), 305(ఏ) బీఎన్ఎస్ కింద) కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు ఇతర రాష్ట్ర నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఏసీపీ సర్వర్, సిబ్బందిని, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. వివరాలలోకి వెళ్లితే.. ఇటీవల వరంగల్ జిల్లా,రేగిడి పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన నిందితులు చోరీ సొత్తుతో ఖమ్మం మీదుగా వెళ్లే రైల్లో పారిపోతున్నట్లు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించిన వరంగల్ జిల్లా పోలీసులు వెంటనే ఖమ్మం జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఖమ్మం జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఏసీపీ, సిబ్బంది ప్రయాణికుల్లాగా ఖమ్మంలో రైలు ఎక్కి ప్రతి రైలు బోగిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ... రైలు మధిరకు వచ్చే సరికి పశ్చిమ బెంగాల్ కు చెందిన శ్రీ. ఫిరోజ్, శ్రీ. ఎమిన్,శ్రీ.సుఖ్ చంద్ అనే ముగ్గురు నిందుతులను గుర్తించి చాకచక్యంగా పట్టుకొని,నిందుతుల నుండి మూడు కేసులకు సంబంధించిన 15 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని వరంగల్ జిల్లా పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీసులు తక్షణమే స్పందించి అందించిన అమూల్యమైన సహకారానికి వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అందించిన ప్రశంస పత్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా సిబ్బందికి గురువారం అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, సిసిఎస్ ఏసీపీ సర్వర్ పాల్గొన్నారు.



## బంగారం, వెండి వస్తువులను అపహరించుకు పోయిన దుండగులు

### కేసు నమోదు చేసిన పోలీసులు

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:



గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి బంగారం, వెండి, నగదు అపహరించుకుపోయిన సంఘటన కామేపల్లి మండలం రుక్కి తండాలో గురువారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.బానోత్ దానియ ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి బీరువాలు పగలగొట్టి వాటిలో ఉన్న బంగారం, వెండివస్తువులతోపాటు నగదును అపరించు కుపోయారు.కూలీ పనులకు వెళ్లి వారు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగిన ట్లు గుర్తించి చోరీ వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు దానియ ఫిర్యాదు మేరకు దుండగులపై కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.కాగా చోరీ జరిగిన నివాస గృహాన్ని క్లూస్ టీం సందర్శించారు.వేలిముద్రలు,పాద ముద్రలు సేకరించారు.దుండగులను గు ర్తించి కఠినంగా శిక్షి ంచడం జరుగుతుం దని వారు తెలిపారు.ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పంట వ్యర్థాలను కాల్చడం పర్యావరణానికి అపార నష్టం

### ప్రముఖ బిజెపి నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:

పంట వ్యర్థాలను కాల్చడం వలన పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని ఖమ్మంశ్రీ రక్షా హాస్పిటల్ అధినేత, ప్రముఖ బిజె పి నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు.కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో గురువారం ఈ మేరకు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.పంట వ్యర్థాలను కాల్చి భూమాతను చంపవద్దని పిలుపునిచ్చారు.పంట వ్య ర్థాలను కాల్చడం వల్ల భూమికి,రైతుకు, పర్యావరణానికి అపార నష్టం కలుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూరి నారాయణరావు,వేణు,దొడ్డ నాగేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్‌వాటర్ బాధితులకు న్యాయం చేయాలి

## - ప్రభావిత గ్రామాల రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు

## చేపట్టాలి: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**సారపాక, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని గ్రామాలు, వ్యవసాయ భూములు, ప్రజల జీవనోపాధి, మౌలిక సదుపాయాలకు ఏర్పడుతున్న ముప్పుపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారి సంజయ్ నందన్ కు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బూర్గంపహాడ్ ,అశ్వాపురం మండలాలలో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో తీవ్ర ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధికారిక అంచనాల కంటే వాస్తవ పరిస్థితుల్లో మరింత విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి వరదల సమయంలో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం పరిస్థితులను మరింత క్లిష్టతరం చేసే ప్రమాదం ఉందన్నారు. వాగులు, ఉపవాగులు, సహజ నీటి పారుదల మార్గాలపై బ్యాక్‌వాటర్ ప్రభావం వల్ల నీటి నిల్వ సమస్యలు పెరిగి వ్యవసాయం, గ్రామీణ జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. అశ్వాపురంలో భారత దేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన హెవీ వాటర్ ప్లాంట్ భద్రతకు కూడా భవిష్యత్తులో ముప్పు వాటిల్లే అవకాశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభావిత గ్రామాల్లో సమగ్ర శాస్త్రీయ బ్యాక్‌వాటర్ సర్వే నిర్వహించడంప్రత్యేక పునరావాస పునర్నిర్మాణ ప్యాకేజీ ప్రకటించడంభూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడంఉపనదులపై బ్యాక్‌వాటర్ ప్రభావ అధ్యయనం చేపట్టడంశాశ్వత వరద నియంత్రణ చర్యలు అమలు చేయడంరక్షణ కరకట్టలు, ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులతో సంయుక్త కమిటీ ఏర్పాటు క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించడం ప్రభావిత ప్రాంతాలను ..నిరంతరం పర్యవేక్షి ంచే వ్యవస్థ ఏర్పాటుశాస్త్రీయ అధ్యయనం, ప్రజాభిప్రాయం లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని సూచించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా సంబంధిత వర్గాలతో సంప్రదింపులు లేకుండా అమలు చేయరాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సంబంధిత అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొర్రాజుల కొలుపు జాతరలో ఎమ్మెల్యే పూజలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామం వద్ద జరుగుతున్న కుర్రాజుల కొలుపు జాతరలో భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్ల వెంకటరావు గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గత రెండు రోజుల క్రితం జాతరలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు జాతర కమిటీ గ్రామస్తులు ఆహ్వానం పలికారు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా జరుగుతున్న కుర్రాజుల కొలుపు జాతరకు వచ్చిన ఎమ్మెల్యే కు పూజారులు గ్రామస్తులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామ శివారులో నిర్వహిస్తున్న జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్ రావు తెల్లం హరికృష్ణ కొమరం శ్రీనివాసరావు శ్రీధర్ పూనెం ధర్మయ్య నాగేశ్వరరావు మిత్ర పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ముంపుపై సమగ్ర సర్వేకు డిమాండ్

## - ఎమ్మెల్యే పాయంకు బూర్గంపహాడ్ ప్రజల వినతి



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పోలవరం బ్యాక్ వాటర్ వల్ల 800 ఎకరాలే కాదు, అంతకుమించి భూములుమునిగిపోతున్నాయని, డ్రోన్, జిపిఎస్ సర్వేలతో వాస్తవ ముంపు తేల్చాలని బూర్గంపహాడ్ ప్రజలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గురువారం వినతి పత్రం అందించారు. మండలంలోని గ్రామాలతో పాటు పంట పొలాలు నీట మునుగుతున్నాయని ఇప్పుడు పోలవరం బ్యాక్ వాటర్ వలన మరింత ముంపు గురించి ఉన్నదని దీనిపై శాసనసభలోను చర్చించి తమ మండలానికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఎఫ్ ఆర్ ఎల్ వరకు అన్ని భూములకు 2013 చట్టం ప్రకారం పరిహారం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోరారు.

### - మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న ఆధ్వర్యంలో..

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ బూర్గంపహాడ్ మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న ఆధ్వర్యంలో స్థానిక రైతులు, మహిళలు గురువారం కేంద్ర జల సంఘం సీడబ్ల్యూసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ముంపునకు గురయ్యే రైతులందరికీ శాశ్వత నష్టపరిహారం చెల్లించాలి. పోలవరం పూర్తయితే మా బూర్గంపహాడ్ మండలంలోని వందలాది ఎకరాలు ప్రతి ఏటా నీట మునుగుతాయి. రైతుల బతుకులు ఆగమవుతాయి. సీడబ్ల్యూసీ అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే చేసి, బాధితులను నేరుగా కలిసి వాస్తవాలు తెలుసుకోవాలి. 43 అడుగుల కాంటూర్ అంటే మా పొలాలు, మా బతుకులు. మాకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని స్పష్టం చేశారు.

### - అఖిలపక్షం ఆధ్వర్యంలో..

బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు గురువారం పోలవరం ప్రాజెక్టు అథారిటి అధికారి సంజీవ్ నందన్ ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ నందు కలిశారు. ఈ సందర్భంగా పోలవరం ఎత్తు పెంపుతో బూర్గంపహాడ్ గ్రామానికి పొంచిఉన్న ముప్పుపై పోలవరం అధికారులకు తెలియజేశారు. దీంతో స్పందించిన అధికారులు పోలవరం బ్యాక్ వాటర్ వలన తెలంగాణ ప్రాంతంలో ముంపుకు గురికానున్న గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా ముంపుకు గురికానున్న గ్రామాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించటంతో పాటు ముంపుకు గురయ్యే ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలో పొందుపరచనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, గ్రామపెద్దలు లక్కోజి విష్ణువర్ధన్, కెవి రమణ, కైపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### - బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

### - తన్నీరు హరీష్ రావు రాసిన లేక సిడబ్ల్యుసి అధికారులకు అందజేత..



భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు గురువారం హపోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులను కలిసి, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ తన్నీరు హరీష్ రావు రాసిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం డివిజన్‌లోని వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలం, బూర్గంపహాడ్, సారపాక, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలు పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో ప్రతి ఏడాది వరద ముప్పును ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కేంద్రం, పీపీఏ తెలంగాణ వైపు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి 43 అడుగుల కాంటూర్ లోపు ఉన్న అన్ని భూములను సర్వే చేసి, బాధితులకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. భద్రాచలం డివిజన్‌లో బ్యాక్ వాటర్ ముంపుపై శాస్త్రీయ సర్వే నిర్వహించాలి. ఎఫ్ ఆర్ ఎల్ పరిధిలోని అన్ని భూములకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి, సారపాక పెదవాగు సహా అన్ని వాగులపై రక్షణ కరకట్టలు నిర్మించాలని కోరారు. తెలంగాణ ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ. వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి అరుణ్ కుమార్



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాచలం డి ఎస్ పి ఎం అరుణ్ కుమార్ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమయ్యారు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు తప్పకుండా పాటించాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్పయ్య ఇద్దరు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పెనుబల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, పంచాయితీ సెక్రటరీ కార్తీక్, డిప్యూటీ సర్పంచ్ నాని, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమార్, ఇతర వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతాంగానికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి

**- నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలపై**

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**పాల్వంచ, జూన్ 4, ప్రభాతవార్త:**
రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు మరియు పురుగుమందులను విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పాల్వంచలో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ (ఎంఆర్వో)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ ఉత్పాదకాల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా పెరిగాయని అన్నారు. మరోవైపు మార్కెట్లో యూరియా సరిపడా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలను నిర్ణయించడం లేదని విమర్శించారు. 2026 ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలు నామమాత్రంగా మాత్రమే ఉన్నాయని, వ్యవసాయ రంగ సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. ఇండోఅమెరికా ఒప్పందాల ప్రభావంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బతింటున్నాయని అన్నారు. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించిన ఆయన, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారంలో నిరక్ష ్యం కొనసాగితే అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు రాయబారావు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోసం రెండేళ్ల నిరీక్షణ...

**- అధికారుల నిర్లక్ష్యానికి గుండ్లమడుగు బలి!**



**పాల్వంచ, జూన్ 4, ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం ఉలవనూరు లక్ష్మీ ్మదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గుండ్లమడుగు గ్రామ ప్రజలకు విద్యుత్ సౌకర్యం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మారింది. విద్యుత్ కనెక్షన్ కోసం గ్రామస్థులు రెండేళ్లుగా అధికారుల కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి విద్యుత్ కనెక్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన విద్యుత్ శాఖ అధికారులు సుమారు రూ.6 వేల చలానా వసూలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క విద్యుత్ స్థంభం కూడా ఏర్పాటు చేయలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. డబ్బులు వసూలు చేయడంలో చూపిన చురుకుదనం పనుల అమలులో కనిపించకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే అటవీ శాఖ నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ఓసీ) అందకపోవడమే ఆలస్యానికి కారణమని చెబుతున్నారని గ్రామస్థులు తెలిపారు. మరోవైపు అటవీ శాఖ అధికారులు కూడా ఫైళ్లను ముందుకు కదపకపోవడంతో రెండు శాఖల మధ్య ప్రజలు నలిగిపోతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా ఫారెస్ట్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎన్ఓసీ మంజూరు కాకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను రెండుసార్లు తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడంలో అధికారులు ఎందుకు విఫలమయ్యారని, గ్రామస్థుల సమస్యలను పట్టించుకునే నాథుడు లేడా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్, అటవీ శాఖల మధ్య సమన్వయం సాధించి గుండ్లమడుగు గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న గుండ్లమడుగు గ్రామ ప్రజలకు త్వరితగతిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఏరియాలోని జీ.వీ.టీ.సీ సమస్యలపై మేనేజర్ ను కలిసిన రజాక్

**రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:**
ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి జీవీటీసీలో ఉన్న సమస్యలపై జీవీటీసీ మేనేజర్ లక్ష ్మణ్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా జీవీటీసీ లో ఆర్వో ప్లాంట్ త్రాగునీరు ఏర్పాటు చేయాలి, దూర ప్రాంతాల నుండి ట్రైనింగ్ కోసం వచ్చే సూపర్వైజర్లు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు త్రాగునీరు అలాగే భోజనం చేయడానికి త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు, డెస్క్ టేబుల్స్, చైర్స్ ఏర్పాటు చేయాలి, ఇన్స్టిట్యూటర్స్ రిటైర్డ్ అయినందున వారి స్థానాల్లో ఇన్స్టిట్యూటర్ని భర్తీ చేయాలి, జిరాక్స్ ప్రింటర్ ను ఏర్పాటు చేయాలి, జీవీటీసీ నందు దూర ప్రాంతాల నుండి ట్రైనింగ్ కు వచ్చే వారికి క్యాంటీన్ లేక ఇబ్బంది అవుతున్నది కావున క్యాంటిన్ ఫెసిలిటీ కల్పించాలి, అలాగే క్లాస్ లు వినడానికి ఏ/సి రూమ్ ఏర్పాటు చేయాలి, జి. బి.టి.సి, పరిసర ప్రాంతంలో చెత్త ఎక్కువ ఉండడం వల్ల క్లీనింగ్ చేయించాలి, జీవీటీసీ మేనేజర్ కు ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా సమస్యలను వారికి వివరించడం



జరిగింది, వారు సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్ ఇంఛార్జి బొద్దుల రవీందర్, ఎం కొమురయ్య పోష శ్రీనివాస్, గౌస్ ,సందీప్, జయరాం, రాఫిక్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.




# 4వ డివిజన్‌లో వార్డు సభ నిర్వహణ

**పాల్వంచ, జూన్ 04, ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని 4వ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు వార్డు సభను నిర్వహించారు. ఈ సమావేశానికి 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ్మ హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సభకు అధ్యక్షత వహించిన స్పెషల్ ఆఫీసర్ ఎల్. వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేపీఓ, వార్డు ఆఫీసర్, మునిసిపల్ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొని డివిజన్ పరిధిలోని తాగునీరు, పారిశుద్ధం, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలపై చర్చించారు. ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులు హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కొత్వాల...

**పాల్వంచ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త:**



భాగ్యలక్ష్మి ్మ ఐటీఐ కరెస్పాండెంట్ బోధ అశోక్ గురువారం మృతి చెందగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. భాగ్యలక్ష్మి ్మ ఐటీఐ కరెస్పాండెంట్, పాల్వంచ వడ్డుగూడెం నివాసి బోధ అశోక్ అనారోగ్యంతో మరణించగా కొత్వాల సంతాపం తెలిపారు. పాత పాల్వంచకు చెందిన దగ్గుబాటి యలమంద అనారోగ్యంతో మరణించగా కొత్వాల భౌతికకాయాన్ని సందర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పాత పాల్వంచ ముదిరాజ్ సంఘం నాయకులు యడ్ల ముత్యం, అక్కల సీతారామయ్య, పోతురాజు ప్రసాద్, పాండవుల పండు, తిరుమలరావు, అక్కల మధు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఆధ్వర్యంలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**జూలూరుపాడు ప్రభాతవార్త, జూన్ 4:** జూలూరుపాడు సొసైటీ ఆధ్వర్యంలో సబ్సిడీపై మండలంలోని రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేసినట్లు సీఈఓ నరసింహారావు తెలిపారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో అన్నారుపాడు, గుండ్లరేవు, పాపకొల్లు, జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, సాయిరాం తండా గ్రామాలకు చెందిన రైతులు విత్తనాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు పంపిణీ చేసేందుకు గాను మండలానికి 30 కేజీల జీలుగులు 416 బస్తాలను ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. 50 శాతం రాయితీపై 30 కేజీల బ్యాగును రూ.2452.50 లకు విక్రయించినట్లు తెలిపారు. సొసైటీ కార్యాలయంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకము, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను వ్యవసాయశాఖ అధికారులకు అందజేసి కూపన్ తీసుకుని సొసైటీ కార్యాలయంలో విత్తనాలు పొందాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందడుగు

**- ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామసభలో చైర్ పర్సన్**

మధిర జూన్ 4 ప్రభాతవార్త :



ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళికలతో మధిర పట్టణంలో అనేక సమస్యలు పరిశీలించబడ్డాయని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగవ వార్డు పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనటిక్ ఇజ్రాయెల్ పాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, వర్షాకాలంలో ముంపు సమస్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మున్సిపాలిటీలో ఇప్పటికే అనేక సమస్యలు గుర్తించి పరిష్కరించామని తెలిపారు. వచ్చే వర్షాకాల సీజన్ ని దృష్టిలో ఉంచుకొని



వర్షపు నీరు సాఫీగా పోయేలా మురుగునీటి కాలువలు, నాలాల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో పొంగిపొర్లే మురుగు కాలువలను గుర్తించి, పగిలిన మ్యాన్‌హోల్స్‌కు పటిష్టమైన మూతలు మార్పు వంటి కార్యక్రమాలు చేపట్టామనితెలిపారు. అలాగే తడిపొడి చెత్త వేరుచేసే ప్రక్రియపై పట్టణ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు పెద్దలు సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**- 1వ వార్డులో సభ**

ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఒకటో వార్డులో నిర్వహించిన వార్డు సభలో కౌన్సిలర్ దోర్నాల శిరీష, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత చొరవతో వార్డులో రూ.50 లక్షలతో గ్రావెల్ రోడ్లు పోయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, వార్డు ఆఫీసర్ డేవిడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల విద్యాసంస్థల అవసరాల కొనుగోలుకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

**- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి సునీత**

**- జూన్ 17 వరకు టెండర్ల స్వీకరణ, జూన్ 18న జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో టెండర్ల ఓపెన్**

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 4:** 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సమాఖ్య (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ) ఆధ్వర్యంలోని 13 గురుకుల పాఠశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాలలో అవసరమయ్యే కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్, కేటరింగ్ సేవలు, స్టేషనరీ సామగ్రి, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలు నిమిత్తం అధీకృత డీలర్లు, సరఫరాదారులు, ఆసక్తి గల వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ బాలుర గురుకుల పాఠశాలలు, వైరా, కల్లూరు, అడవిమల్లెల, టేకులపల్లి, అంబేద్కర్ జూనియర్ కళాశాల, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, మధిర, కూసుమంచి, దానవాయిగూడెం బాలికల గురుకుల పాఠశాలలు, ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాల అవసరాల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కూరగాయలకు రూ.60,000, కేటరింగ్ సేవలకు రూ.1,00,000, పండ్ల సరఫరాకు రూ.70,000, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరాకు రూ.70,000, స్టేషనరీ సామగ్రికి రూ.1,00,000, ల్యాబ్ మెటీరియల్‌కు రూ.40,000 ధరావత్ నిర్ణయించినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ధరావత్ మొత్తంలో 40 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రూ.1,000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను ప్రిన్సిపాల్, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి, ఖమ్మం పేరిట ఎస్‌బీఐ బ్యాంకులో చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు. టెండర్ ఫారాలు జూన్ 6 నుండి జూన్ 16 వరకు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి చేసిన సీల్డ్ టెండర్లను జూన్ 17 సాయంత్రం 4.00 గంటలలోపు టెండర్ బాక్సులో వేయాలని, గడువు అనంతరం టెండర్లు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అందిన టెండర్లను జూన్ 18 ఉదయం 10.30 గంటలకు ఖమ్మంలోని నూతన ఐడీఓసీ భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో తెరవనున్నట్లు తెలిపారు. టెండర్లకు సంబంధించిన తేదీలు, విధివిధానాలు, షరతులలో మార్పులు చేయడం, రద్దు చేయడం లేదా వాయిదా వేయడం వంటి అంశాల్లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలిపారు. టెండర్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత సూచించారు.

# టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**

**- పరీక్షార్థులు ఉదయం 9.35 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరు**

ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:

జూన్ 2026 ఎస్సెస్సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి 11 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్‌ఎస్‌సీ కాలనీ, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కా బజార్, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతి నగర్, ఖమ్మంలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,037 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక పరీక్షా జోన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు వెల్లడించారు. పరీక్షార్థులు పరీక్ష ప్రారంభానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, ఇతర అనధికారిక వస్తువులను అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు క్రమశిక్షణ పాటించి పర్యవేక్షకుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. ఓఎంఆర్ జవాబు పత్రంపై అభ్యర్థులు తమ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, ఫోటో కలిగిన హాల్ టికెట్‌ను వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆ ప్రకటనలో తెలిపారు.

# వీకేసీఎం సమస్యలు పరిష్కరించాలి...

**- మెమొరాండం సమర్పించిన ఎండీ రజాక్**

రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకేసీఎంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. గురువారం వీకేసీఎం మేనేజర్ మురళి ని పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి అధ్యక్షతన పిట్ కమిటీ సభ్యులు కలిసి మెమొరాండం ఇవ్వటం జరిగినది. అనంతరం రజాక్ మాట్లాడుతూ... వీకేసీఎం లో మ్యాన్పవర్ ఉపయోగించాలి, రెయిన్కోట్స్ వాటర్కన్స్, క్యాంటీన్ సదుపాయాలు, ప్రమోషన్స్, వేసవి కాలంలో ప్రత్యేక ప్రయోజనాలు, జాగ్రత్తలు తీసుకోవాలి అని ఇతర సమస్యల మీద డిమాండ్ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో విప్లవ కుమార్, పోషం శ్రీనివాస్, మొయినుద్దీన్, కాగితపుశ్రీనివాస్,



రాజశేఖర్, రహీమ్, అబ్దుల్ రెహ్మాన్, రఫీ, కొలుగూరి వెంకట స్వామి, గువ్వల శ్రీనివాస్, అక్బర్, మామిడి లక్ష్మీ నారాయణ, బొక్క శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, హనుమంతు, ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, చారి, మీ.పిత్చయ్య, డేవిడ్ రాజు, ప్రదీప్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల వినతిపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూల స్పందన..

**- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం**

ములకలపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : మండలంలోని తిమ్మంపేట, తాళ్లపాయి గ్రామ పంచాయతీలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచులు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను, తాళ్లపాయి సర్పంచ్ గడ్డం సుజాతలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, స్లాబ్ కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని కోరారు.



అలాగే తాళ్లపాయి దుర్గమ్మ ఆలయం వద్ద సుమారు 300 మీటర్ల మేర సైడ్‌వాల్‌తో కూడిన రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తిమ్మంపేట పంచాయతీలో గతంలో సరైన స్థలం లేకపోవడం వల్ల ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తమ పంచాయతీకి 50 ఇళ్లను కేటాయించాలని సర్పంచ్ తుర్రం శ్రీను ఎమ్మెల్యేను కోరారు. సర్పంచుల వినతిపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత మండల, జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సర్పంచులు కోరిన అభివృద్ధి పనులకు తక్షణమే అంచనాలు సిద్ధం చేయాలని, వారం రోజుల్లోగా పూర్తి నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, నాయకులు జహీరుద్దీన్, కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**- విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్**

అన్నపురెడ్డిపల్లి, జూన్ 04 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్య బోధనకు టీచర్లు. పిల్లల అలనా పాలన కై ఆయాల పోస్టులకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ కోరారు. 18 సంవత్సరాలు వయస్సు నుండి 40 సంవత్సరాలు వయస్సు లోబడివున్న అభ్యర్థులు. టీచర్ పోస్టులకు ఇంటర్ అర్హత. ఆయా పోస్టులకు ఏడవ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. నియామకం పూర్తిగా ప్రతిభ ప్రాతిపదికన ఉంటుందని. నియామకం తాత్కాలికమేనని తెలిపారు. మండల విద్య అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హత, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు సంబంధిత జిరాక్స్ పత్రాలను సోమవారం నాటికి అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు మండల విద్యాధికారిని సంప్రదించాలని కోరారు.

# అక్రిడేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:**
జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో అక్రిడేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించిన కలెక్టర్, మీడియా ప్రతినిధులు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన మీడియా ప్రతినిధులకు శుక్రవారం నుండి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత మీడియా ప్రతినిధులు నిర్ణీత సమయంలో కార్యాలయానికి వచ్చి తమ అక్రిడేషన్ కార్డులను స్వీకరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఒక ముఖ్యమైన స్తంభమని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు విశేష సేవలు



అందిస్తున్నారని కలెక్టర్ అన్నారు. మీడియా ప్రతినిధులు తమ వృత్తి నిబద్ధతను కొనసాగిస్తూ ప్రజలకు నిష్పాక్షి క సమాచారాన్ని అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సమాచార, పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మీడియా అటెన్షన్ కోసమే "మోడీ"పై విమర్శలు

- దమ్ముంటే రాజీనామా చేసి పోటీకి రావాలని సవాల్
- కమ్యూనిస్టు రాష్ట్రాలు కనుమరుగై బిజెపి జెండాలు ఎగిరాయి
- కూనంనేనికి బిజెపి గురించి మాట్లాడే స్థాయి లేదు
- పొత్తు లేకుండా గెలిచే సత్తా కూనంనేనికి ఉందా ?
- విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు "బైరెడ్డి"



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**
బిజెపిని సవాల్ చేసిన నాయకులు, పార్టీలు మట్టి కరిచిపోయాయని, మీడియా అటెన్షన్ కోసమే ప్రధానమంత్రి ఖిమోడీఖిపై విమర్శలు చేయడం సరికాదని, కమ్యూనిస్టుల ఆధీనంలో కొనసాగిన రాష్ట్రాలు కనుమరుగై బిజెపి కాషాయ జెండాలు రెపరెపలాడుతున్నాయి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన లక్ష్మీ ్మదేవిపల్లిలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అనుసరిస్తున్న విధానాలు మాట్లాడుతున్న విషయాలపై ఆయన మండిపడ్డారు. కమ్యూనిస్టులకు ప్రజలు రాజకీయ సన్యాసం ఎప్పుడో ఇచ్చారని ఇంకా కొత్తగా నువ్వు తీసుకునే సన్యాసం ఏమిటని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక్క ఎమ్మెల్యే గెలిచిన తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టులకు రాజకీయ సన్యాసం ప్రజలు ఎప్పుడో ఇచ్చారని ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రెండు సార్లు బూర్జువా పార్టీల అండతో ఎమ్మెల్యే అయిన సాంబశివరావుకు భారతీయ జనతా పార్టీ గురించి మాట్లాడే స్థాయి లేదని తీవ్రంగా విమర్శించారు. మొదటిసారి కొత్తగూడెం నియోజకవర్గంలో మహా కూటమి మద్దతుతో కేవలం 1500 ఓట్ల మెజారిటీతో కూనంనేని గెలిచారని, అనంతరం 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఐదో స్థానానికి పడిపోయారని అదే కమ్యూనిస్టులు బలమని ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో, కమ్యూనిస్టు పార్టీ నైతికతను పక్కనపెట్టి ఓటుకు వెయ్యి నుంచి 1500 ఇచ్చి విజయం సాధించారని విమర్శించారు. ఎమ్మెల్యే కూనంనేనికి ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి చేయాలని, అదే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు పోటీ చేస్తారని ఆయనపై గెలవగలరా అని ప్రశ్నించారు. జలగం వెంకట్రావు బిజెపి అభ్యర్థిగా ఓడిపోతే తాము రాజకీయ సన్యాసం చేస్తామని సవాల్ విసిరారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ఎన్నికల్లో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తూ ప్రచారం చేసి మళ్ళీ అదే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేయర్ పదవిని దక్కించుకున్న సిపిఐ పార్టీ నేతలు నియోజకవర్గంలో శాంతిభద్రత మంటగలుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గత ఎమ్మెల్యేల హయాంలో కోట్లాది రూపాయలు కేటాయించారని, తిరిగి భగీరథ పైప్లైన్ కోసం ప్రభుత్వం రోడ్లు తవ్వుతూ ఆగమాగం చేస్తున్నారని ఆరోపించారు. కొత్త లైన్ లంటూ కమిషన్ కోసమే పనులు చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్పొరేటర్లకు ఎటువంటి గౌరవం లేదని, చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు సైతం ఎమ్మెల్యేనే చూసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పట్టుమని పది ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసే స్థాయిలేని కమ్యూనిస్టు పార్టీ బిజెపిని విమర్శించడమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్షి ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, పైడిపాటి రవీందర్, బిజెపి మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్, జిల్లా కార్యదర్శి తుంపూరి శివ, సీనియర్ నాయకులు గుములాపురం సత్యనారాయణ, మీడియా కన్వీనర్ రామారావు జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఇద్దరు హోంగార్డ్‌లు

- ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జూన్ 4 ప్రభాతవార్త:**



హోంగార్డ్ ఆర్గనైజేషన్లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు హోంగార్డులను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సత్కరించారు. 24 సంవత్సరాలు హోంగార్డ్ ఆర్గనైజేషన్ లో తమ సేవలను అందించిన ఇరువురు పి.నరసింహారావు, మహిళ హోంగార్డు ఆర్. రాంబాయి లు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఇద్దరు హోంగార్డ్ లను జిల్లా ఎస్పీ శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన హోంగార్డు సిబ్బంది తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన హోంగార్డు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హోంగార్డ్ ఆర్గనైజేషన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం...

**రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీలో విశిష్ట సేవలు అందించిన ఎస్.ఈ. (ఎలక్ట్రికల్ మెకానికల్) అజ్మీరా శ్రీనివాస్ కార్పొరేట్ సెంట్రల్ స్టోర్స్‌కు బదిలీ అయిన సందర్భంగా గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. గురువారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా ఇంజనీర్ లక్ష ్మణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదరు అధికారి సంస్థ అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు అందించిన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయడంతో పాటు కార్మికులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆర్‌సీహెచ్‌పీలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, నూతన బాధ్యతల్లో కూడా అదే స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు లింగా, యశస్వి, యూనియన్ నాయకులు ఎఐటీయూసీ సహాయ కార్యదర్శి గట్టయ్య, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి శంకర్ బాబు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ షూటింగ్ క్యాంప్-2026...

- ప్రతిభ కనబరిచిన షూటర్లకు సన్మానం, సర్టిఫికెట్ల ప్రదానం

**కొత్తగూడెం టౌన్, జూన్ 4 ప్రభాతవార్త:**
తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ ఆమోదంతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమ్మర్ షూటింగ్ క్యాంప్–2026 ముగింపు కార్యక్రమం నిన్న జిల్లా ఇండోర్ రైఫిల్ షూటింగ్ ట్రైనింగ్ సెంటర్, శ్రీ రామచంద్ర కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా రైఫిల్ షూటింగ్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో సాధించిన విశిష్ట విజయాలను స్మరించుకుంటూ, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే సమ్మర్ షూటింగ్ క్యాంప్‌లో భాగంగా నిర్వహించిన అంతర్గత పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయగా, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసారు. తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అమిత్ సాంఘి, జనరల్ సెక్రటరీ జె. కిరణ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, ప్రధాన కోచ్ / జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అబ్దుల్ నబీ, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు, నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వంశీధర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ శర్మ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, ప్రశాంతి నగర్ పంచాయతీ సర్పంచ్ లైలా శిష్ట అతిథులుగా పాల్గొన్నారు.



# ఈనెల 10 వరకు వార్డు సభలు...

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి 10వ తేదీ వరకు అన్ని డివిజనల్లో వార్డు సభలు జరుగుతున్నాయి. తొలిరోజు 2,4,5,6,10,11,12,13,14,15,16 డివిజన్లో వార్డు సభలను కార్పోరేటర్ల అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మేయర్, ప్రత్యేక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మేయర్ గణేష్ మాట్లాడుతూ... పర్యావరణం కాపాడుటకు ప్రజలు ఇంకుడుగుంటలు తీసుకోవాలని, మొక్కలు నాటాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని, పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఘన వ్యర్థాల సేకరణ) గురించి తెలియజేసారు.

# పాతిక సంవత్సరాల బోధనా ప్రస్థానం

**- నూతన అధ్యాయానికి హార్వెస్ట్ ముందడుగు**

**- సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన కరస్పాండెంట్ రవి మారుత్**





**ఖమ్మం విద్యా విభాగం జూన్ 4, ప్రభాతవార్త:** హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రస్థానం మొదలై పాతిక సంవత్సరాలు గడచిపోయాయి. ఈ పాతికేళ్ళ ప్రస్థానంలో బోధనా ప్రక్రియలో అత్యున్నత స్థాయిని, విద్యార్థులు సంపూర్ణ వికాసంలో సమున్నత స్థాయిని హార్వెస్ట్ విద్యాసంస్థలు గడించాయి. హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, హార్వెస్ట్ టెండర్ రూట్స్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ లు స్టేట్ , సి.బి.ఎస్.ఇ బోర్డులలో ఉత్తమ పాఠశాలలుగా పేరుపొందాయి. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ కేంబ్రిడ్జ్ కరిక్యులమ్ తో ఖమ్మం విద్యాచరిత్రలో నూతన అధ్యాయానికి తెరతీసింది. నిరంతర శిక్షణతో ఉపాధ్యాయుల బోధనాసామర్థ్యాలను పెంపొందింపజేస్తూ, నిశిత శోధనతో బోధన పరిపూర్ణ మయ్యేట్లుగా ఉపాధ్యాయులను పర్యవేక్షిస్తూ, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసాలను ఆకాంక్షిస్తూ హార్వెస్ట్ దినదిన ప్రవర్థమానమవుతున్నది. ఖమ్మం జిల్లా విద్యా చరిత్రను మలుపు తిప్పింది. మరో పాతికేళ్ళ ప్రస్థానానికి మైలురాళ్ళు అగ్రగామి గా విద్యాసంవత్సరాలు నిలబడేందుకు కృషి బహుముఖాలుగా సాగిస్తున్నది. హార్వెస్ట్ విద్యాసంస్థలలో పిల్లలు ఆడుతూ పాడుతూ తమ బాల్యాన్ని అద్భుతంగా గడిపేస్తున్నారు. బోర్డు పరీక్షలకైనా, పోటీ పరీక్షలకైనా, ఒలింపియాడ్ లైనా అవలీలగా రాసేస్తున్నారు. ర్యాంకులలో చరిత్రను తిరగరాస్తున్నారు. మానసిక ఒత్తిడి తగ్గించటం కోసం సైకాలజిస్ట్ ల కౌన్సిలింగ్ లు , ఆరోగ్య సమస్యలకు డాక్టర్ల పర్యవేక్షణ నిరంతరం అందుబాటులో ఉంటాయి. సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించటానికి నిరంతరం సంగీత, సాహిత్య, నృత్య నాటక రూపాలలో శిక్షణ సాగుతుంది. అనుభవ పూర్వక నైపుణ్యాలకోసం కంప్యూటర్ సైన్స్, లాబోరేటరీలు, ఫార్మింగ్, యోగ, క్లబ్ యాక్టివిటీలతో నిత్య చలన శీలంగా విద్యార్థులు నేర్చుకుంటారు. 3 లక్షల చదరపు అడుగుల భవనాలు, వందలాది ఉపాధ్యాయ బృందాలు, 7 వేల మందికి పైగా విద్యార్థులతో హార్వెస్ట్ విద్యాసంస్థలు విరాజిల్లుతున్నాయి. తల్లిదండ్రులను బోధనాప్రక్రియలో భాగస్వాములను చేసుకుంటూ సిల్వర్ జూబ్లీ వేడుకలను విద్యావిషయక వేడుకగా జరపటానికి హార్వెస్ట్ విద్యాసంస్థలు సిద్ధమోతున్నాయి. ఈ సందర్భంగా హార్వెస్ట్ పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి , అధ్యాపకబృందం కలిసి 25 కె.జిల కేక్ కట్ చేయడం జరిగింది. బాణాసంచా కాల్చుతూ బెలూన్లను ఎగురవేస్తూ సంబరాలను చేసుకున్నారు. ఈ క్రమంలో జిల్లా విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులు, ఇక్కడ చదివిన విద్యార్థులు సాధించి, చేరుకున్న అనేక మైలురాళ్ళు, రాష్ట్రవిద్యావ్యవస్థలో ఖిహార్వెస్ట్ఖి విద్యావ్యవస్థల ముద్ర గురించి యాజమాన్యం వివరించడం జరిగింది. ఖిహార్వెస్ట్ఖి సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న ఈ సంవత్సరంలో ఇంకా పలు కార్యక్రమాలను జరుపుకుంటూ జిల్లా వ్యాప్తంగా హార్వెస్ట్ ప్రభావాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని యాజమాన్యం తెలియజేశారు.




## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ఎస్ఐఆర్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జూన్ 04, ప్రభాతవార్త:**



ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు, తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం ..జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూ..జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ (నిశిది) నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కవిత వ్యాఖ్యలపై గర్జించిన తెలుగు మహిళలు

**ఖమ్మం అర్బన్, జూన్ 4(ప్రభాతవార్త):**



ఇటీవల హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో కల్వకుంట్ల కవిత ఎన్టీఆర్ విగ్రహం పై చేసిన వ్యాఖ్యలకు ఖమ్మం తెలుగుదేశం మహిళా నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి మీడియాతో మాట్లాడుతూ....కవిత తాము అధికారంలోకి వస్తే ఎన్టీఆర్ విగ్రహం కూల్చి ఆంధ్రకు పంపిస్తామని చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని వెంటనే వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు, నీ తండ్రి కెసిఆర్ కు రాజకీయ బిక్ష పెట్టింది ఎవరో తెలుసుకోని మాట్లాడాలని, బతుకునిచ్చిన బాంధవుడు పేరు నీ అన్నకు ఎందుకు పెట్టారో మీ తండ్రిని అడుగు అని అన్నారు, మీ అన్న కేటీఆర్ మీ తండ్రి గారైన కెసిఆర్ నోటి దూల మాటలకే ఇంట్లో కూర్చున్నారు, టిడిపి జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీకి ఏం జరిగిందో తెలుగు ప్రజలకు తెలుసు అన్నారు, మా కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ నే పాతాళనికి తొక్కాం నువ్వెంతని అన్నారు, ఎక్కడో బ్యూటీ పార్లర్ నడుపుకొనే నీకు అయ్యా చాటున అవినీతి చేసి ఎదిగిన నువ్వ మహానుభావుడు ఎన్టీఆర్ విగ్రహం టచ్ చేసే స్థాయి నీకు లేదు ఖబడ్దార్ అని అన్నారు. కవిత నీ సంగతేందో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియదా బతుకమ్మ ఆడుతూ అందరి దృష్టి మరల్చి 200 కోట్లతో మద్యాన్ని ఢిల్లీ, బీహార్, దాక మోసకపోయి తెలుగు ఆడపడుచుల గౌరవం తీసి ఒక మహిళ చేయకూడని మద్యం కుంభకోణం చేసి జైలు కి వెళ్లావని అన్నారు. తెలంగాణ రాష్ట్రా ప్రజల సంపద దోచి వాటి పంపకాల్లో కుటుంబ విభేదాలు తలెత్తి వేరే పార్టీ పెట్టిన నీవు వార్డు మెంబర్ గా గెలవలేవు సీఎం అయితావా తిన్నింటి వాసాలు లెక్క పెట్టే మీ కుటుంబ పార్టీలు ఇలాంటి వ్యాఖ్యలతో భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. ఇకనైనా మీరు మీ కుటుంబం టిడిపి నేతలపై నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి లేకుంటే తెలంగాణలో తిరగనివ్వం ఖబడ్దార్ అని అన్నారు. చేశారు. తొలుత మహిళా నాయకురాళ్ళు డౌన్ డౌన్ కవిత నినాదాలతో పాదయాత్రగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ లో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి అన్నగారి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల సత్యవతి, మందపల్లి రజిని, కోనేరు రాణి, తాడిశెట్టి స్వాతి, సౌలం లావణ్య, వలగపూడి విజయలక్ష్మి ్మ, రంగిశెట్టి మంగమ్మ, మట్టరీ రాణి, మేడిపల్లి రమాదేవి, బేబీ వైదేహి మహిళా అభిమానులు, పాలడుగు కృష్ణ ప్రసాద్, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కృష్ణమాచారి, ఎల్లంకి నరసింహారావు, బి.రాందాస్ అనంత కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఏఆర్ఎస్ఐ వరికూటి మోహన్ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం

**- ఖమ్మం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం**

**మానవీయ స్పందన...**

**ఖమ్మం అర్బన్, జూన్ 4(ప్రభాతవార్త):**



దివంగత ఏఆర్ఎస్ఐ వరికూటి మోహన్ కుటుంబానికి అండగా నిలుస్తూ ఖమ్మం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం రూ.25,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆర్. రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ, పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన దివంగత వరికూటి మోహన్ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ మాట్లాడుతూ, పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లావుడియా రాము నాయక్, కోశాధికారి సోమయ్య, ఉపాధ్యక్షులు సంజీవరావు, బి. నాగేశ్వరరావు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## రేపు జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి**

**ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం నేషనల్ మార్ట్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 6న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యూమన్ రిసోర్స్ (మేల్) ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ ఆర్ అర్హత గలవారు, క్యాషియర్, సిఎస్ఎ, సిఎస్ఆర్ ఉద్యోగాలకు పురుష, మహిళా అభ్యర్థులు ఎస్సెస్సి ఉత్తీర్ణత అర్హత కలిగి ఉండాలని, 27 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని తెలిపారు. మొత్తం 40 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్.ఆర్. సెల్ నెంబర్ 7337444265 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# డిప్యూటీ తహసీల్దార్ గోపాలకృష్ణ బదిలీ

## - సత్కరించిన పోట్లపల్లి సర్పంచ్

**పినపాక, ప్రబాతవార్త, జూన్ 04:**

మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న గొంది గోపాలకృష్ణభద్రాచలం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ విధి నిర్వహణలో గోపాలకృష్ణ చూపిన నిబద్ధత,ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని భద్రాచలంలో అదే సేవా భావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షి ంచారు.పొట్లపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



# ఏజెన్సీ పంచాయతీలలో విజయవంతమైన గ్రామసభలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 04:**





అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన వెంకటాపురం,గొందిగూడెం,ఎలకలగూడెం గ్రామ పంచాయతీ లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహించిన గ్రామసభలు విజయవంతమైనాయి.ఆయా గ్రామ పంచాయతీ లలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ల అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో ఎంపిడిఓ ముత్యాలరావు,తహశీల్దార్ సూర్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు తగు సూచనలు జాగ్రత్తలు తెలియ చేశారు.వర్షాకాలంలో వరదల వల్ల జరిగే ప్రమాదాలు,గ్రామ పంచాయతీ లలో కాలుష్య నివారణ,త్రాగునీటి భద్రత,పర్యావరణ ప్రాముఖ్యత,మురుగునీటి నిర్వహణ,ఘన వ్యర్థాల నిర్వహణ,పారిశుధ్య కార్యక్రమాలు,సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ లలో పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించుటకు తడి,పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కొరకు కర పత్రిక,గోడ పత్రిక లను ప్రదర్శించి విడుదల చేశారు.ఈ గ్రామసభలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ సభలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు,తాటి వెంకటలక్ష్మి ్మ,మడకం మూలమ్మ, కల్లేటి నాగమణి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ కిషోర్,ఏంఏఓ మహేశ్ చంద్ర చటర్జీ, మిషన్ భగీరథ అధికారులు,ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్లు,వివోఏ లు,ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు,పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మా గ్రామ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయంకు కృష్ణ సాగర్ సర్పంచ్ వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను గురువారం బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ బి. మోహన్ రావు లు కలిసి మా గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తొ లుత వారు గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలు, అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలను ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకువెళ్లాగా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పదం రాజు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర

## - మణుగూరు పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీధర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 04:**



మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ )ను గురువారం డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీధర్ సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన హెచ్ పీ వీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సి న్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. హెచ్ పీ వీ వ్యాక్సి న్ సర్వైకల్ క్యాన్స ర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా 14-15 సంవత్స రాల వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సి న్ తీసుకోవాలని సూచించారు. వ్యాక్సి న్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్స ర్ బారిన పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.అలాగే హెచ్ పీ వీ వ్యాక్సి న్ వల్ల కలిగే ప్రయోజనాలు, సురక్షి తత మరియు క్యాన్స ర్ నివారణలో దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఈ వ్యాక్సి న్ వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, శ్రీను,వెంకటేశ్వర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొందిగూడెంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## - 5 హెచ్ పి మోటర్ ఏర్పాటు

## - 60 కేఎల్ ట్యాంక్‌కు నిరంతర నీటి సరఫరా ప్రారంభం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 04:**

గొందిగూడెం గ్రామపంచాయతీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ్మ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో 60 కేఎల్ నీటి ట్యాంక్‌కు సరఫరా మెరుగుపరచుటకు అధిక సామర్థ్యమైన 5 హెచ్‌పీ కొత్త మోటర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు మరియు గ్రామ కార్యదర్శి గార్ల స్ వ ం క్ ం ల్



ప్రారంభించారు. సర్పంచ్ స్వయంగా స్విచ్ ఆన్ చేసి నీటి సరఫరాను ప్రారంభించగా, నీరు ఎలాంటి అవాంతరాలు లేకుండా నేరుగా 60 కేఎల్ ట్యాంక్‌లోకి చేరే విధంగా వ్యవస్థను సజావుగా అమలు చేశారు.ఈ చర్యల ద్వారా గ్రామంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా తగ్గించేందుకు ముఖ్యమైన ముందడుగు పడిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# గాలివాన బీభత్సం

## - దెబ్బతిన్న 29 ఇళ్లు

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 04:**

మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులు బీభత్స ం సృష్టించాయి.ఇ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 17 ఇళ్లు,ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 12 ఇళ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల భారీ చెట్లు విద్యుత్ స్తంభాలపై కూలిపోవడంతో స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.విపత్తు సమాచారం అందుకున్న వెంటనే ఇ బయ్యారం సర్పంచ్ చంద్రరావు, ఎలిసిరెడ్డిపల్లి లో స్థానిక నాయకులు సత్తిబాబు ఆధ్వర్యంలో సహాయక చర్యలు ప్రారంభించారు. గాలివాన కారణంగా నష్టపోయిన ఇళ్లను స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ పరిశీలించి వివరాలు సేకరించారు.ఇ బయ్యారం ప్రధాన రహదారిపై పంచాయతీ కార్యాలయం సమీపంలో సుమారు అర కిలోమీటర్ మేర భారీ చెట్లు రోడ్డుపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాంగ్రెస్ నాయకుడు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రహదారిని పునరుద్ధరించారు. దీంతో వాహనాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. అధికారులు నష్టంపై అంచనా వేస్తూ బాధితులకు సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో బాధిత కుటుంబాలకు స్థానిక నాయకులు సత్తిబాబు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.విద్యుత్ శాఖ అధికారులు నూతన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధించేందుకు కృషి చేశారు.

# మణుగూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:**





మణుగూరు ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ (కోఎడ్యుకేషన్) పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. నాగశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 20252026 విద్యా సంవత్స రం పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గంజి జీష్మరమణిక (565 మార్కులు), జె. వికాస్ (563 మార్కులు) ఈ సీట్లు సాధించారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ ఘనత సాధించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు ప్రత్యేకంగా హెచ్ఎం అభినందనలు తెలిపారు.

# లాసెట్ పరీక్షా ఫలితాల్లో 557వ ర్యాంక్ సాధించిన యశస్వి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 4:**



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఏపూరి నర్సింహరావు (నతానియేల్ రాజ్) జీవనజ్యోతి దంపతుల కుమార్తె ఏపూరి యశస్వి తాజాగా విడుదలైన లా సెట్ ఎగ్జామ్ పరీక్షల ఫలితాల్లో ఏపూరి యశస్వి 557వ ర్యాంకు సాధించింది. లా సెట్ లో మంచి ర్యాంకు సాధించిన యశస్వినిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

**ఇల్లందు అర్బన్, జూన్ 4 , ప్రభాతవార్త:** మానవ మనుగడకు ప్రాణాధారమైన పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనికై విరివిగా మొక్కలు నాటే బాధ్యత అందరిపై ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో గురువారం జరిగిన పర్యావరణ సదస్సు లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వేగంగా మారుతున్న వాతావరణ సమతుల్యత, పెరుగుతున్న కాలుష్యం మానవాళి మనుగడకే సవాలుగా మారిన తరుణంలో పర్యావరణ దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందని, కేవలం ఒక రోజు మొక్కలు నాటడంతోనే మన బాధ్యత ముగిసిపోదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించడం, నీటిని పొదుపుగా వాడుకోవడం వంటి అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో విజ్ఞాన్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల ద్వారా విడుదలయ్యే క్లోరో ఫ్లోరో కార్బన్ల వల్ల ప్రకృతికి తీవ్రమైన నష్టం జరుగుతుమే కాక ఓజోన్ పొర దెబ్బతినటం అత్యంత ఆందోళనకరమని తెలుపుతూ వీటికి ప్రత్యామ్నాయమార్గాలు అవలంబించాలని కోరారు. కరెస్పాండెంట్ జి వి నర్సయ్య తన సందేశంలో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక స్పృహ, పర్యావరణ బాధ్యత పెంపొందిస్తాయని పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరపు నినాదాన్ని విద్యార్థులకు వివరించి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.







ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నకిలీ విత్తనాలను ఈ యేడైనా అరి కట్టేనా?

### - అధికారుల ఉదాసీనత -రైతుల పాలిట శాపం!!

### - ఆరుకాలం కష్టపడ్డ రైతులకు మిగిలేది శూన్యం!!

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ప్రస్తుతం వానకాలం పంట కాలం సీజన్ ప్రారంభ దశలో రైతులు అడుగులు విత్తనాల దుకాణాలు కొనుగోలు కేంద్రాల వైపు పడతాయి దీనిని కొందరు అక్రమార్కులు కల్తీ నకిలీ విత్తనాలు బ్రాండ్ల పేరుతో విక్రయించి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కల్తీ విత్తనాలను అంటగడతారు రైతులు పాపం చదువుకోకపోవడంతో ఏది నకిలీ నో ఏది ఒరిజినల్ తెలియక వారు పోయి వారి చేనులలో దుక్కులు చేసుకొని విత్తనాలు వేసుకుంటారు తీరా పంట చేతికి వచ్చే సమయానికి దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి ఎల్లక తీవ్ర దుఃఖంలో పెట్టిన ఖర్చులు రాక పురుగుల మందు తాగి ఎందరో రైతులు చనిపోయే దుస్థితి అందువలన రైతులు నమ్ముదగిన షాపులకే వెళ్లి కల్తీ విత్తనాలకు బారిన పడకుండా మంచి విత్తనాలు తెచ్చుకొని నాటుకోవాలి అధికారులు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నామమాత్రపు తనిఖీలు చేసి విత్తనాల దుకాణాలను ఉదాసీనంగా అంటే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారు దీనిని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమార్కులు అడ్డదారిలో రైతులను ముంచే పనిలో పడి వారి వ్యాపారాలను మూడు పూవులు ఆరు కాయలుగా వెలగబెట్టుకుని బిల్డింగ్ లో మీద బిల్డింగులు కడుతున్నారు కానీ ఆరుకాలం కష్టపడ్డ రైతు ఈ కల్తీ విత్తనాల బారిన పడి వారు పెట్టిన పెట్టుబడి రాక పురుగుల మందు దిక్కు అవుతున్న పరిస్థితి ప్రతి ఏటా భారత దేశంలో మన మండల వ్యాప్తంగా కూడా మనం చూస్తూనే ఉన్నాం. ఎన్నో కష్టాలను కష్టాలను పడుతూ ఎండకు వాన కు తడుస్తూ తీరా పంట చేతికి వచ్చే సమయానికి మార్కెట్లలో సరైన గిట్టుబాటు ధర ఉండదు కావున ఈ సంవత్సరం ప్రారంభ దశలోనే కల్తీలను నకిలీలను కట్టడి చేసి అధికారులు చర్యలు తీసుకోవాలి రైతులు పలువురు మేధావులు వాపోతున్నారు.




## రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**ఇల్లందు అర్బన్ జూన్ 4 ప్రభాతవార్త:** ఇల్లందుకు చెందిన వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, వి.బి.సి.సి యూత్ సహకారంతో నిర్వహించనున్న తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్‌ను ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకురాలు డాక్టర్ లక్ష్మీ ఆకుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలోని కళా ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి పోటీలు కీలకమని, విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. కళాకారులను ప్రోత్సహించడంలో వెంకట్ డాన్స్ అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. జూన్ 14న ఇల్లందులోని సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కదారి వెంకటేష్, సాయి మాస్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాకేష్ రెడ్డి మీరా, షబ్బీర్, రాజేష్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.




## సి.ఎం.పి.ఎఫ్ సమస్యల పరిష్కారానికి ప్రాయశ కమిటీ సమావేశం

**ఇల్లందు అర్బన్, జూన్ 4, ప్రభాతవార్త:** ఇల్లందు ఏరియాలో బొగ్గు గనుల భవిష్య నిధి (సి.ఎం.పి.ఎఫ్)కు సంబంధించిన సమస్యల పరిష్కారంపై గురువారం వైసీఓ క్లబ్‌లో ప్రాయశ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏరియా ఎస్ఓటు జీఎం రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సి.ఎం.పి.ఎఫ్ ప్రాంతీయ కమిషనర్ ఎం. కనకమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో ఉద్యోగుల సి.ఎం.పి.ఎఫ్ ఖాతాలు, కాంట్రాక్టు కార్మికుల భవిష్య నిధి, కుటుంబ పెన్షన్ కేసులు, పెండింగ్ క్లెయిమ్‌లు తదితర అంశాలపై చర్చించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రాయశ కమిటీ సమావేశం నిర్వహించి సమస్యల పురోగతిని సమీక్షిస్తామని కమిషనర్ కనకమ్మ తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యత చాలా గొప్పది

### - చిన్నారులకు పలకలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామంలో ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మడి నరసయ్య పాల్గొని చిన్నారులకు పలకలు, బలపాలను పంపిణీ చేశారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు మొత్తం 6,300 మందికి ఈ పలకలను ఉచితంగా అందజేస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి మాట్లాడుతూ రమేష్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కంపెనీలు ఉద్యోగం చేస్తూ తన వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఇదే విధంగా కొనసాగిస్తూ ముందు ముందు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన రమేష్ ను కోరారు. అంతకుముందు గుమ్మడి నరసయ్యను శాలువాతో రమేష్, విజయలు సత్కరించారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, అంగన్వాడి టీచర్ మాలతి, ఆయా లను కూడా సొసైటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి, నాయకులు జరుపుల సుందర్, బానోతు లింగ, పంతులు, మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, గ్రామస్తులు గుగులోతు వెంకన్న, గుగులోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### - సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కీలక ఆదేశాలు

### - పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, స్టేషన్ రికార్డులను, క్రైమ్ ఫైల్స్ ను పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, త్రవ్వకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు స్టేషన్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విధానాలను అలవర్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో భాగంగా, స్టేషన్‌కు వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి, తక్షణమే వారికి న్యాయం జరిగేలా చూడాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తా

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ**

**12వ వార్డు సభలో పాల్గొన్న కౌన్సిలర్ మాదినేని సునీత కమిషనర్ రామచంద్రరావు**

వైరా టౌన్ జూన్ 4 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అంశంపై 12 వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ వార్డు సభకు వార్డు సభ్యురాలు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ హాజరయ్యారు. వార్డ్ లో ఉన్న సమస్యలను ఈ వార్డు సభ్యులు అధికారుల దృష్టి తీసుకుని వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అందరి సహకారంతోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ప్రజల సహకారంతోనే అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు వార్డు సభకు మున్సిపల్



కమిషనర్ మేదూరు రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో మురుగునీటి కాలువలు శుభ్రపరచుట కోసం ప్రణాళిక సిద్ధం చేశామని. వార్డులో ఉన్న వీధిలైట్లు దగ్గర నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించే విధంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన ప్రగతిప్రణాలిక కాంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో అధికారులు కౌన్సిలర్లు మమేకమై వార్డులో ఉన్న ప్రతి సమస్యను దీర్ఘకాల దృష్టితో పరిష్కరించేందుకు కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి వార్డులో వార్డు సభలు ఈనెల 10వ తారీఖు వరకు జరుగుతాయని ఆయా వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా మీ ముందు ఉంటానని అవసరమైతే క్షేత్రస్థాయిలో కూడా వచ్చి పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కరించే దిశగా అన్ని విధాల ముందు ఉంటానని ఎవరికైనా పింఛన్లు గాని రాని ఎడల వారు గతంలో పెట్టిన వారు కాకుండా కొత్తగా కావలసినవారు దరఖాస్తులు చేసుకోవచ్చని సందర్భంగా పేర్కొన్నారు. వార్డులో దీర్ఘకాలికంగా డ్రైనేజీ వ్యవస్థ గురించి వీధిలైట్లు కొన్ని చోట్ల వెలగడం లేదని తడి చెత్త పొడి చెత్త వ్యాను ప్రతిరోజు వార్డులోకి అందుబాటులోకి రావటం లేదని కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు సమస్యలను పలువురు విన్నవించుకున్నారు. గ్రామ సభను అధికారులు 20 నిమిషాల్లో ముగించడం పట్ల వార్డు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను విన్నవించుకోవటానికి సంబంధిత అధికారి లేకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. వార్డులో హెల్త్ క్యాంప్ నిర్వహించి బీపీ పరీక్షలు వార్డు ప్రజలు కావలసిన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వార్డు అధికారి వార్డు సభ్యులు, అంగనవాడి సూపర్వైజర్ బుడిగి సునీత, హెల్త్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో మారుమోగిన దేశ వీర జవానుల గీతం

**ఇండియన్ ఆర్మీ కమాండర్ సుఖేష్ వర్మ చేతుల మీదుగా భట్టు సోదరులకు అప్రిసియేషన్ అవార్డు, ఘన సన్మానం**

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:

భారతదేశ రాజధాని న్యూఢిల్లీ లోని 255 ట్రాన్సిట్ ఆర్మీ క్యాంప్‌లో నిర్వహించిన ఫేర్వెల్ కార్యక్రమం దేశభక్తి గీతాలతో మారు మోగింది. దేశ రక్షణ కోసం తమ ప్రాణాల ను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న వీర జవానుల త్యాగాలను కీర్తిస్తూ ప్రముఖ రచయిత, గాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ భట్టు వెంకన్న, టి.ఏ.సి సభ్యు డు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ప్రత్యేకంగా రచించిన దేశభక్తి గీతం కార్యక్రమానికి హాజరైన వందలాది మంది జవానులు, అధికారులు, దేశభక్తులను భావోద్వేగాలకు గురిచేసింది. సదర్ బజార్ కంటోన్మెంట్, ద్వారకా రోడ్‌లోని 255 ట్రాన్సిట్ ఆర్మీ క్యాంప్‌లో కమాండెంట్ సుఖేష్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టు సోదరులు ఆలపించిన గీతం దేశభక్తి జ్వాలలను ం గి లి ం చి ం ది . ' ' బ ం త వ ా త



సుపుత్రులారా...సరిహద్దుల్లో నిద్రలేని రాత్రులు గడిపిన వారలారా...మీ పాదాలకు వందనం... మిమ్మల్ని కన్న తల్లి పాదాలకు వందనం... జైహింద్ వీరులారా...జయహో మా సూర్యులారా...అంటూ సా గిన ఈ గీతం ప్రతి ఒక్కరి హృదయాలను తాకింది. అలాగే పాటలోని మరో భాగంలో జవానుల త్యాగాలను స్మరిస్తూ, "గుండెను రాయిగా మార్చి దేశ రక్షణకు నిలిచిన వీర జవానులకు...గర్భంలో మోసిన తల్లి కన్నీటిని గుండెలో దాచి...ఎండవానలు లెక్క చేయక ఎల్లలు కాపలా కాశిన వారికి...శత్రువు చూపు పడకముందే సింహగర్జన చేసిన వారికి...భరతమాత నుదుటిపై విజయ తిలకం దిద్దిన వారికి...అలాంటి బిడ్డలను కన్నతల్లి పాదాలకు శతకోటి వందనాలు...అంటూ డాక్టర్ భట్టు వెంకన్న రచించిన ఈ గీతం సభికుల ప్రశం సలను అందుకుంది. ఈ సందర్భంగా కమాండెంట్ సుఖేష్ వర్మ మాట్లాడుతూ డాక్టర్ భట్టు వెంకన్న, డాక్టర్ భట్టు నాగేశ్వరరావు సోదరులు సామాజిక చైతన్యం కోసం నాలుగు వేలకుపైగా పాటలు రచించి విశేష సేవలు అందించారని కొనియాడారు. దేశ రక్షణలో నిమగ్నమైన జవానుల పట్ల వారి ప్రేమ, గౌరవం అభినందనీయ మని పేర్కొన్నారు. ఇలాంటి కళాకారుల సేవలను భారత సైన్యం ఎప్పటికీ మరువద ని తెలిపారు. అనంతరం భట్టు సోదరులకు అప్రిసియేషన్ అవార్డు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. స న్మానానికి ప్రతిస్పందిస్తూ డాక్టర్ భట్టు వెంకన్న మాట్లాడుతూ, "దేశ సరిహద్దుల ను కాపాడుతూ ప్రాణాలను సైతం త్యాగం చేసే జవానులే నిజమైన దేశభక్తులు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతల్లోనూ దేశ రక్షణ కోసం శత్రువులను ఎదుర్కొనే సింహాలు మన జవానులే" అని కొనియాడారు. ఈ అవకాశాన్ని కల్పించిన కమాండెంట్ సుఖేష్ వర్మ, సైనిక అధికారులకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది జవానులు, అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి గీతాలకు హర్ష ధ్వానాలు వ్యక్తం చేశారు. భట్టు సోదరులు ఆలపించిన గీతం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించింది.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాన

కారేపల్లి జూన్ 4 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో పలు అభివృద్ధి పనులకు గురువారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోనిగుట్టకిందగుంపు గ్రామంలో ఎంఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ ఉండం రాఘవులు తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా పోలంపల్లి కోటిలింగాల వాగుపై వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ్మ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తాహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఇంచార్జి ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, పర్స ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్, సర్పంచ్ లు మేదరి వీరప్రతాఫ్, దారావత్ హేమలత, బానోత్ హీరా లాల్, గుగులోత్ వరలక్షి ్మ, దండు ప్రవీణ్, మాజీ ఎంపీపీ లు పగడాల మంజుల, బానోతు దేవ్లా నాయక్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, యాకుబ్ అలి, తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ యార్డ్ లో గ్రామసభ నిర్వహణ పాల్గొన్న వార్డు సభ్యులు

వైరా టౌన్ జూన్ 4 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలో 6,9 వార్డుల యొక్క వార్డు సభ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వారి యొక్క సమస్యలను,



వినతులను తెలియజేయడం జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మేనేజర్ సుధీర్ మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు బీజేపీ సన్నద్ధం

కొణిజర్ల జూన్ 04 ప్రభాత వార్త :

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. రానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ తరఫున బూత్ స్థాయి ప్రతినిధుల (బీఎల్ఏ2) నియామకాన్ని చేపట్టి, నూతనంగా ఎంపికైన ప్రతినిధులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కవిడ మురళీకృష్ణ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన కార్యక్రమమని అన్నారు. ఈ ప్రక్రియలో భారతీయ జనతా పార్టీ అట్టడుగు స్థాయి నుంచి చురుకైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాల్లో బూత్ స్థాయి ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి కవిడ రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సోమ దర్యాసింగ్, యాస సత్యనారాయణ, నోముల జనార్ధన్, ఇతర ముఖ్య నాయకులు, నూతనంగా నియామక పత్రాలు అందుకున్న ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్...
- అటవీ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక...
- సత్తుపల్లి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్...



**సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త:**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలపై గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా సూక్ష్మంగా పరిశీలించి, నిబంధనల పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా జవాబుదారీతనంతో వ్యవహరించా లని సూచించారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీసర్వే ప్రక్రియ ద్వారా శాశ్వత పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.అటవీ-రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరిష్కారానికి అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే క్లియర్ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సాదా బైనామా, భూభారతి తదితర భూ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసు ఆధారిత పరిష్కార విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచనలుచేశారు. అంతేకాకుండా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, శాఖల వారీగా సమన్వయంతో యుద్ధప్రాతిపదికన వారిస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అంతకుముందు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ సర్వే ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాజేందర్, సత్తుపల్లి తహసీల్దారు కుందూరు లక్ష్మీ, వేంసూరు తహసీల్దారు మాణిక్యరావు, సర్వేయర్లు నాగరాజు, మురళీ, నాగు, అటవీ శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీలో ఆడిటోరియం ప్రారంభించిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ 95 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియంను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి కళాశాల పేరును నిలబెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంత సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగొల్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాదు, ప్రిన్సిపాల్ సిబ్బంది, కౌన్సిలర్లు హాజరైన వారిలో ఉన్నారు.

# వార్డుల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి...

- ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో చైర్పర్సన్, కమిషనర్...






**సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త:**

రానున్న వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం వార్డ్ ప్రజలకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలోని 5, 16, 18, 21, 22 ,వార్డులలో కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన వార్డు సభలలో చైర్ పర్సన్, కమిషనర్ పాల్గొని పైవిధంగా అన్నారు. వార్డులలోని డ్రైనేజీల్లో చెత్త చెదారం లేకుండా , త్రాగు నీటి నిర్వహణ, ఇంకుడు గుంటల, వీధి దీపాలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, తదితర అంశాలపై ప్రజలకు వివరించి చర్చించడం జరిగింది. అనంతరం ప్రజల నుండి వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై దరఖాస్తుల తీసుకోవడం జరిగింది. సమావేశంలో వార్డు కౌన్సిలర్ షేక్ హాకీమ్ భాష, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పరస మానస, మందపాటి ప్రభాకర్ రెడ్డి, వార్డ్ ప్రజలు హాజరై వారిలో ఉన్నారు.

# రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఎంపీడీవో అన్నపూర్ణ



**పెనుబల్లి, జూన్ 04, ప్రభాతవార్త:**

వాతావరణంలో సమతుల్యత కారణంగా వర్షాభావ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీవో అన్నపూర్ణ తెలిపారు. వాతావరణ సమతుల్యత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం భద్రత పై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యేక గ్రామసభలు పంచాయతీల వారీగా గురువారం నుండి ప్రారంభమయ్యాయి. పెనుబల్లి మండలంలోని అడవి మల్లెల గ్రామపంచాయతీలో ప్రత్యేక సభ సర్పంచ్ మందడపు లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నపూర్ణ మాట్లాడుతూ రక్షిత మంచినీటి ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు పైపులు లీకేజీ లేకుండా సురక్షి తమైన నీటిని వర్షాకాలంలో తాగడం ద్వారా అనారోగ్య బారిన పడకుండా రక్షించుకోవాల్సి అన్నారు. వర్షాకాలంలో వేడి ఆహారం తీసుకోవడం ద్వారా చిన్న పిల్లలకు కూడా అనారోగ్య పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లో పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులను దూరంగా పెట్టేందుకు శ్రద్ధ వహించాలన్నారు.పంచాయతీ కార్యదర్శి పై ఉప సర్పంచ్ ఆగ్రహం.....అడవి మల్లెల గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సర్పంచి, ఉపసర్పంచ్ కి గ్రామపంచాయతీ అభివృద్ధి విషయంలో సమన్వయంగా వ్యవహరించడం లేదని ఈ సందర్భంగా ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు వేదిక వద్ద సర్పంచి వచ్చేవరకు కూడా సమయం కేటాయించకుండా జెండా ఎగరడం పట్ల ఈ సందర్భంగా ఈ సందర్భంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.




# సింగరేణి ఉద్యోగి మాతృమూర్తి పుల్లమ్మ మృతి...

- సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఏఐటీయూసీ నాయకులు...

**సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జే వి ఆర్ ఓ సి లో విధులు నిర్వహిస్తున్న ఏఐటియుసి ఉపాధ్యక్షులు దారా భీమయ్య మాతృమూర్తి దార పుల్లమ్మ ( 80) బుధవారం సాయంత్రం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు, సర్పంచి లక్ష్మీ మ్రదేవి, ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి వీరాస్వామి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఫీట్ కార్యదర్శి నరసింహారావు, ఉపేంద్ర చారి, వీరభద్రు, తిరుమలరావు , నరేంద్ర, సురేష్, సత్యనారాయణ, ఖయ్యూం, సిపిఐ నాయకులు యోబు, నిమ్మకూరు రామకృష్ణ, లు స్వర్గమైన చలమప్ప గూడెం లోని స్వగృహానికి వెళ్లి దార పుల్లమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వ్యక్తిగత ప్రమాద భీమా కుటుంబాలకు ధీమా

- ప్రతి ఒక్కరు వ్యక్తిగత ప్రమాద బీమా చేయించుకోవాలి

**పెనుబల్లి జూన్ 4 ప్రభాతవార్త :**



ఎస్ బి ఐ వ్యక్తిగత ప్రమాద భీమా చెక్కుని బ్యాంక్ అధికారులు నామినికి అందజేశారు. లింగగూడెం గ్రామానికి చెందిన వేల్పుల వెంకటేశ్వరావు అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వి.ఎం.బంజర్ బ్రాంచ్ బ్యాంక్ లో రూ. 20 లక్షలు విలువ కలిగిన పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పదకాన్ని కలిగియున్నాడు. ఆయన మరణానంతరం ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవడంతో నామిని అయినటువంటి మృతుని భార్య లక్ష్మి ్మకి రూ. 20 లక్షల చెక్కుని రీజనల్ మేనేజర్ వి. శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఈ ప్రమాదాలు జరిగిన క్లిష్ట పరిస్థితుల్లో ఆ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో భీమా మొత్తం ఆ కుటుంబాలకు ఆసరా అవుతుందని తెలిపారు. ప్రమాద భీమా ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు ప్రమాద భీమా కలిగి ఉండాలని సులభమైన పద్ధతిలో పలు రకాల బీమా పథకాలను, పొదుపు పాలసీలను ఎస్బిఐ ప్రవేశపెట్టిందని తెలిపారు. వివరాలను దగ్గరలోని బ్రాంచ్ మేనేజర్ ని కలిసి వివరాలను తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్లైమ్ కి సంబంధించి ఎస్బిఐ కీలకమైన భీమా మొత్తాన్ని సజావుగా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంలో సహకరించిన వీ. ఎం.బంజర్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లకు శాఖ ఇబ్బందికి అభినందనలు తెలియజేశారు.ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయినా సమయంలో ఖాతాదారుల ఎస్బిఐ బ్యాంకు నిబద్ధతను చాటి చెప్పారని కొనియాడారు. ఇన్సూరెన్స్ క్లైమ్ అవడం పట్ల ఎస్బిఐ బ్యాంకు అధికారులకు, సిబ్బందికి ఇన్సూరెన్స్ అధికారులకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ ఆఫీసర్ ఆర్ రాజేంద్రప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ రాజా, క్లస్టర్ మేనేజర్ శివ నాగేశ్వరరావు, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపు నిష్పక్షపాతంగా జరగాలి

**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**

ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో ఓట్ల తొలగింపు నిష్పక్షపాతం గా జరగాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి యం.రాజేశ్వరి వెల్లడించారు. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరిగిన సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.రాజేశ్వరి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో 291 బూతులలో అన్ని పార్టీల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్ లు పాల్గొనాలని ఆమె చెప్పారు. ఓట్ల



తొలగింపు ఎలాంటి స్వార్థం లేకుండా నిష్పక్షపాతంగా జరగాలని ఆమె చెప్పారు. మరణాలు, పర్మినెంట్, షిఫ్టింగ్ అయిన వారి ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని ఆమె ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఇంటింటికి వచ్చి బీఎల్ఓ లు సహకరించాలని ఆమె కోరారు. ఓట్ల చేర్పులు, మార్పుల్లో అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్, ఎం.పీ.ఓ ఎం శ్రీనివాసరావు, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, ఉపసర్పంచ్ రాసాల నవీన్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, బి.ఎల్.వో లు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకో.

**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**

కమ్యూనిస్టుల పై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అజ్ఞానానికి పరాకాష్ట అని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే యువత చూస్తూ ఊరుకోదని జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు. 2019 ఎన్నికల్లో సొంతంగా గెలిచే రాజకీయ బలం లేక కమ్యూనిస్టుల వెంట తిరిగిన పవన్ కళ్యాణ్‌కు నేడు కమ్యూనిస్టులు శత్రువులుగా కనిపిస్తున్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. గురువారం నేలకొండపల్లి మండల సిపిఐ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో యువత నిరుద్యోగంతో



నడిరోడ్డున పడుతుంటే, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతుంటే పాలకుల వైఫల్యాలను ప్రశ్నించడం చేతకాని పవన్ కళ్యాణ్, కేవలం పాలకుల మెప్పు కోసమే కమ్యూనిస్టులపై విషం చిమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కమ్యూనిస్టుల త్యాగాల పై నోరుపారేసుకుంటే యువత చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. కమ్యూనిస్టులకు పవన్ కళ్యాణ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు లభించిన 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, పేదలకు భూమి దక్కేలా చేసిన భూసంస్కరణలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యల పై ఒక్క రోజైనా లాఠీ దెబ్బలు తిన్న చరిత్ర లేని పవన్ కళ్యాణ్‌కు త్యాగాల చరిత్ర గల కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాల పై దుష్ప్రచారాన్ని సాగిస్తే ప్రజా క్షేత్రంలో పవన్ కళ్యాణ్‌ను నిలదీసి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఆలేటి ఉమామహేష్, బాలిన కృష్ణంరాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ముందు సుతారులు నిరసన

**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**

సుతారి మేస్త్రిల మధ్య పని చేసే విషయంలో రెండు వర్గాల మధ్య పంచాయతీ తీవ్రంగా నడిచింది. చిలికి చిలికి గాలివానగా మారిన పంచాయతీ కాస్త పోలీస్ స్టేషన్ కు చేరింది. పోలీసులు అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ సుతారులు గురువారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ముందు నిరసన ధర్నా ఆందోళన నిర్వహించారు. పోలీసులకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామంలో వివాదం జరిగింది. ఈ నెల ఒకటో తేదీన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సుతారి మేస్త్రిలు నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామంలో ఒకటో తేదీన పనిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న




స్థానిక సుతారి మేస్త్రిలు ఘటన స్థలానికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా పని చేయవద్దని కోదాడ సితారినీ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వివాదం నడిచింది. అరుపులు, కేకలు తోపులాట మధ్య కోదాడ మేస్త్రి లకు చెందిన సామాన్లను స్థానికులు తీసుకెళ్లారు. ఈ క్రమంలో చెన్నారంకు చెందిన ఇంటి యజమాని మురళి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై గురువారం యూనియన్ నాయకులు అంతా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. స్థానిక పోలీసులు కోదాడ సుతారులకు, ఇంటి యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తూ స్థానిక సతారీ మేస్త్రుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ. పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. పోలీసులుకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్థానిక సుతారు మేస్త్రి లు హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇంటి యజమాని మురళి కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ సుతారి మేస్త్రి విజయ్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో ఇరువురు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసులు విచారణ జరుగుతున్నారు.

## మినీ మేడారం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త:**

గోపన్నగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవాలైనసమ్మక్కసారలమ్మ అమ్మవార్ల జాతర (మినీ మేడారం) గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి జాతరలో పాల్గొన్నారు. సమ్మక్కసారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి



అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ దీపికల సమ్మె విరమణ



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ దీపికలు నేలకొండపల్లిలో చేపట్టిన సమ్మె గురువారం విరమించారు. రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్ లతో గత 15 రోజులుగా నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు గ్రామ దీపికలు సమ్మె చేపట్టారు. యూనియన్ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తామని పేర్కొనడంతో గ్రామ దీపికలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. గురువారం సమ్మె దీక్షాశిభిరం వద్దకు నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఐకేపి ఎపిఎం కే.సురేంద్రబాబు సంఘీభావం తెలిపి గ్రామ దీపికలకు నిమ్మరసం అందించి సమ్మెను విరమింప చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజపుత్ర పార్వతి బాయి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గడువులోపు అమలు చేయకపోతే తిరిగి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడమే లక్ష్యం
## ఆర్.టి.సి మేనేజింగ్ డైరక్టర్ నాగిరెడ్డి



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**

ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆర్.టి.సి మేనేజింగ్ డైరక్టర్ నాగిరెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి నందు ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఆర్.టి.సి బస్టాండ్ ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్తూ మార్గ మధ్యలో గల ఇక్కడి ఆర్.తో.సి బస్టాండ్‌ను ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఆయన సమీక్షించారు. బస్టాండ్ భవనం నిరుపయోగంగా మారడానికి గల కారణాలను ఎండీ నాగిరెడ్డి స్థానిక ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రయాణికులు బస్సులు ఎక్కడ ఎక్కుతున్నారు. ఈ బస్టాండ్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు ఏమిటి, దీనిని మళ్లీ పూర్తి స్థాయి వినియోగంలోకి తీసుకురావడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే అంశాల పై ఆయన అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పలువురు ప్రయాణికులు ఎండీ నాగిరెడ్డిని కలిసి, బస్టాండ్‌ను త్వరితగతిన పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని, దీనివల్ల ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఖమ్మం ఆర్.టి.సి మేనేజర్ సరిరామ్, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఆర్.టి.సి ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు తోట రామారావు

**మాస్ లీడర్ గా 30 ఏళ్ల నుండి ప్రజాసేవకే నిమగ్నమైన తోట......**

**అందరితో కలివిడిగా కలిసిపోయే వ్యక్తి రామారావు..**

**తోట కుటుంబం మొత్తం ప్రజాసేవకే అంకితం...**

**ఒక కుమారుడు ప్రజా వైద్యుడిగా, మరో కుమారుడు రాజకీయాలలో రాణిస్తున్న వైనం....**

**పేదలను ఆదుకోవడంలో పెద్ద చేయి,ఆపద వస్తే అండగా నిలిచే గుండె**

ఖమ్మం టౌన్, ప్రభాత్‌వార్త

తోట రామారావు ఈ పేరు తెలియని వారు ఖమ్మం నగరంలో లేరంటే అతిశయోక్తి కాదు. ఖమ్మం నగరంలోనే కాదు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో తోట రామారావు పేరుగాంచిన వ్యక్తి.. కూరగాయల వ్యాపారిగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలలో ముందు నిలిచే వ్యక్తి ఆయన.. మాస్ లీడర్‌గా ప్రజా నాయకుడిగా తోట రామారావు ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఐదేళ్లు కార్పొరేటర్ గా, మరో 5 ఏళ్లు తన సతీమణి గోవిందమ్మ కార్పొరేటర్ గా పనిచేసి బేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నారు.. భార్యా,భర్తలు ప్రజాప్రతినిధులు గానే కాకుండా వారి కుమారుడు ఖమ్మంలో ప్రముఖ వైద్యునిగా పేరుగాంచారు. నిరుపేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తూ తండ్రి బాటలో పయని స్తున్నాడు.. మరో కుమారుడు ప్రజాసేవ తో పాటు తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ రాజకీయాలలో రాణిస్తున్నారు. మరోవైపు మున్నూరు సంఘం నాయకత్వ బాధ్యతలను చూస్తూ అందరి అభిమానాన్ని పొందుతున్నారు. మొత్తం మీద తోటరామారావు కుటుంబంమొత్తం ప్రజాసేవకే అంకితమైంది. మాస్ లీడర్ గా గత 30 సంవత్సరాలుగా ఖమ్మంలో పేరుపొందిన వ్యక్తి... ఎవరికి ఆపద వచ్చినా ఆయన అండగా నిలిచే వ్యక్తి తోటరామారావు. ముఖ్యంగా నిరుపేదలకు, కార్మికులకు పూట గడవని పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు.. తాను కష్టపడి సంపాదించిన రూపాయిలో 50 పైసలకు పైగా ప్రజాసేవకే ఖర్చు పెడుతున్న ప్రజానాయకుడు తోటరామారావు. ఆయన ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ కు ప్రజాప్రతినిధిగా పనిచేశారు.. 2016 నుండి 2021 వరకు తోటరామారావు కార్పొరేటర్ గా పని చేయగా 2021 నుండి 2026 వరకు ఆయన భార్య తోట గోవిందమ్మ కార్పొరేటర్‌గా సేవలందించారు వారి ఆధ్వ ర్యంలో ఆ డివిజన్ రూపురేఖలు మారాయి..



అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ కూడా తనదైన శైలిలో ప్రజాసేవలో దూసుకుపోతున్నారు తోటరామారావు కుటుంబం.... డివిజన్ రూప రేఖలను మార్చిన తోట దంపతులు...... ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారధి నగర్, వెంకటేశ్వర నగర్,పద్మావతి నగర్1, పద్మావతి నగర్ 2, ఆటోనగర్,అంబేద్కర్ నగర్, మేకల నారాయణ నగర్ లలో విస్తరించి ఉంది.. ఈ ప్రాంతానికి 2016 నుండి 2021 వరకు కార్పొరేట్గా పా పనిచేసిన తోట రామారావు ఆధ్వర్యంలో సుమారు రూ 7.5 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు.. ముఖ్యంగా సారధి నగర్ మినహా మిగిలిన ప్రాంతాలన్నీ శివారు ప్రాంతాలు కావడంతో రోడ్లు,డ్రైన్లు లేని పరిస్థితి ఉంది , ఆ తరువాత 2021 నుండి 2026 వరకు కార్పొరేటర్ గా పని చేసిన తోట గోవిందమ్మ ఆధ్వర్యంలో సుమారు రూ.5.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. సారధి నగర్ మినహా మిగిలిన ప్రాంతాల అన్నింటిలో 90 శాతం మేరకు సిసి రోడ్లు నిర్మించగా 50 శాతానికి పైగా సైడ్ డ్రైన్ లను ను నిర్మించి ఆ ప్రాంత ప్రజల మన్ననలను వారు పొందారు. అదేవిధంగా ఏఫ్ సీఐ మెయిన్ గేట్ నుండి ఎంబి గార్డెన్ వరకు రూ 3 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కానున్నాయి.ఈ నిధులు మంజూరు చేయడంలో తోట రామారావు దంపతుల కృషివలనే ఈ నిధులు మంజూ రయ్యాయని అవార్డు ప్రజలు పేర్కొంటున్నారు. సేవా కార్యక్రమాలలో తోట కుటుంబం. నిరుపేద ప్రజలను ఆదుకోవడంలో, పూట గడవని కుటుంబాలకు చేయూతన అందించడంలో, ఆకలితో ఉన్నవారికి కడుపు నింపడంలో తోట రామారావు కుటుంబం ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలుస్తుంది... తోటరామారావు కూరగాయల వ్యాపారం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ప్రతి పండుగ సందర్భాలలోనూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎవరు వచ్చినా కాదనకుండా కూరగాయలను వితరణగా ఇవ్వడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.. అన్నదానాలు అంటే ఆయనకు అమితమైన ఇష్టం.. దానికి సంబంధించిన కూరగాయలన్నింటినీ ఉచితంగానే ఇవ్వడంలో ఆయనకు సాటి ఎవరు ఉండరు.. ఆయన డివిజన్ మొత్తం మున్నేరు శివారు ప్రాంతాలు కావడంతో మున్నేరు నిండిన ప్రతి సందర్భంలోనూ ఆ ప్రాంత ప్రజలకు ఆయన ధైర్యంగా నిలిచేవారు. వరదల నుండి ప్రజలను రక్షి ంచడంలో, ఆ తరువాత వారికి



నిత్యవసర సరుకుల పంపిణీలో కానీ అన్నదానం విషయంలో కానీ ఆర్థికంగా సహాయం చేయడంలో కానీ తోటరామారావు కుటుంబం ముందు వరుసలో నిలుస్తుంది. ఆయన డివిజన్ ప్రజలకే కాకుండా పక్కనే ఉన్న 46,47 డివిజన్ ప్రజలకు కూడా ఆయన అనేక సందర్భాల్లో అండదండగా నిలిచారు. ముఖ్యంగా 2023, 2024 వరదల సందర్భాలలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన వ్యక్తి తోట. అనేకమంది ఇండ్లు మునిగి,, కట్టుబట్టలతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బయటకు వచ్చిన వారికి ప్రభుత్వం నుండి సహాయం అందించడంలో తోట రామారావు ప్రముఖ పాత్ర పోషించారు. అంత కాకుండా ప్రభుత్వం ద్వారా అందించే కళ్యాణ్ లక్ష్మి ౹, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడంలోనూ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించడంలోనూ, పేదలకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత రేషన్ కార్డులను మంజూరు చేయిం చడంలో, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడంలో, డబుల్ బెడ్ రూమ్ లో ఇప్పించడంలో తోటరామారావు అగ్రగామిగా నిలిచారు. వీటితోపాటు తన డివిజన్లో చనిపోయిన నిరుపేదల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ 10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారు. మున్నేరు నది మునిగిన ప్రతి సందర్భంలోనూ ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను కండ్లరా చూసిన తోటరామారావు ఆనాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దగ్గరకు వెళ్లి మున్నేరుకు కరకట్ట నిర్మాణానికి, మున్నేరుపై తీగల వంతెన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూ రు చేయించడంలో కీలక భూమిక వహించారు. ఆయన కృషి వలన ప్రస్తుతం మున్నేరుకు కరకట్ట,,తీగల వంతెన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 48వ డివిజన్ ప్రజల గుండెల్లో తోటరామారావు కుటుంబం చిర స్థాయిగా నిలిచిపోతుందని ఆ ప్రాంతానికి చెంది న మహిళలు పేర్కొంటున్నారు. ఆపద వచ్చి అర్ధ రాత్రి వెళ్లిన స్పందించే సహాయం చేసే గుణం తోటరామారావుదని మాట కరెక్ట్ గా ఉన్న మన సు వెన్నెలాంటిదని ప్రజలు పేర్కొంటున్నారు.




## ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా జాబితా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త

జనగణన2027 ప్రక్రియలో రూపొందించే జాబితా ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూపర్వైజర్లతో గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జనగణన నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమైన ప్రక్రియ అని అన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు. జనగణన జాబితాలో నమోదు చేసే సమాచారం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, ఖచ్చితంగా ఉండేలా ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి సర్వే పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎలాంటి లోపాలు లేదా పొరపాట్లు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి సేకరించే వివరాలను పారదర్శకంగా నమోదు చేసి, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రత్యేకంగా కేటీపీఎస్, సింగరేణి ప్రాంతాల్లో జనగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని, అక్కడి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో వివరాల సేకరణ చేపట్టాలని సూచించారు. జనగణన కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సూపర్వైజర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే5 ఇన్‌క్లైన్‌లో ప్రత్యేక భద్రతపై అవగాహన కార్యక్రమం

రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే నెం.5 ఇన్‌క్లైన్‌లో "ప్రాణాంతక ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేమ్ రాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గనులలో ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించడమే ప్రమాదాల నివారణకు ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. సురక్షితమైన పని సంస్కృతి అలవర్చుకోవడం ద్వారా ప్రమాదరహిత వాతావరణాన్ని నెలకొల్పవచ్చని అన్నారు. భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాదని, ప్రతి ఉద్యోగి జీవితానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. గనులలో పనిచేసే ప్రతి ఉద్యోగి తన భద్రతతో పాటు తోటి ఉద్యోగుల భద్రత పట్ల కూడా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రమాదరహిత పని తీరే సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి మూలాధారమని తెలి పారు. ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ భద్రతా నిబం ధనలను పాటించాలని కోరారు. ఏబిసిడి సూత్రాలను ప్రతి ఉద్యోగి తమ దైనందిన విధుల్లో ఆచరించాలని సూచించారు. భద్రత పట్ల సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనతో సంస్థ లక్ష ్య సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పీవీకే 5 ఏజెంట్ రామ్ బరోస్ మెహతో, పీవీకే 5 మేనేజర్ శ్యామ్ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ అనీల్ సాగర్, పీవీకే వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ భూక్యా రమేశ్, ఐఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ చిలక రాజయ్య, గని అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి వినియోగిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం వద్ద ఉన్న జయశంకర్ ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద టాస్క్‌ఫోర్స్ బృందం, అర్బన్ పోలీస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను బానోత్ సాయి, ఎస్కె సమీర్ రేహాన్, చిర్ర రఘును అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి రూ. 10,000/ విలువ చేసే 100 గ్రాముల ఎండు గంజాయి, 4 సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాన్ని



స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

